తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రాంత జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శనివారం | పేజీలు - 12



# నేటి బాలలే.. రేపటి పౌరులు

- ఆనందకరమైన బాల్యంతోనే రేపటి ఉత్తమ సమాజ నిర్మాణం
- వరంగల్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ కృష్ణవేణి

ములుగు ప్రతినిధి, నవంబర్ 20(జనంసాక్షి) : జిల్లా కేంద్రంలోనీ సమీకృత కలెక్టరేట్ కార్యాలయం- సమావేశపు హాల్లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాల ముగింపు కార్యక్రమం మరియు ప్రపంచ బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్నీ జిల్లా సంక్షేమ అధికారిని ఇ.పి.ప్రేమలత అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రీజనల్ జాయింట్ డైరెక్టర్, వరంగల్ కృష్ణవేణి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని నేటి బాల్యానికి ఆనందకరమైనటువంటి బాల్యాన్ని అందించినట్లయితే రేపటి ఉత్తమ సమాజాన్ని నిర్మించిన వాళ్లమవుతామని సూచించారు..

వార్త మెయిన్ 7లో



# యువతలో క్రీడా ప్రతిభను వెలికితీయాలి

- ఎమ్మెల్యే సత్యనారాయణ రావు
- ఖేలో ఇండియా పోస్టర్, లోగో ఆవిష్కరణ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): యువతలో క్రీడా ప్రతిభను వెలికితీసి, క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం జిల్లా గ్రంథాలయంలో యువజన సర్వీసులు, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆయన ఖేలో ఇండియా పోస్టర్, లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని, వారిలోని నైపుణ్యాన్ని గుర్తించి ప్రోత్సహించేందుకు ఖేలో ఇండియా పోటీలు చక్కని వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, క్రమశిక్షణను పెంపొందిస్తాయని తెలిపారు. యువత చదువుతో పాటు క్రీడలపైనా ప్రత్యేక దృష్టి సారించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. క్రీడాకారులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, డీవైఎస్ఓ చిర్ర రఘు, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# తాండూర్ ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ మరమ్మతులు


- జనం సాక్షి' కథనానికి స్పందించిన అధికారులు


**తాండూర్, నవంబర్ 20 (జనం సాక్షి) :** మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ పరిధిలో, దర్గా మేదరి వాడ సమీపంలో ఉన్న ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్ ట్యాంక్ మరమ్మతు పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. ఈ ట్యాంక్ శిథిలావస్థకు చేరి లీకేజీలు అవుతున్న తీరుపై ఇటీవల 'జనం సాక్షి' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. కథనం ప్రచురితమైన వెంటనే రంగంలోకి దిగిన పంచాయతీరాజ్ మరియు గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు క్షేత్రస్థాయిలో ట్యాంక్ పరిస్థితిని పరిశీలించారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు, మిగతా 14లో..

# భారీ వర్షాలు, వరద ముప్పు నివారణకు నాలాల పటిష్టీకరణపై దృష్టి సారించాలి

- స్ట్రామ్ వాటర్ డ్రైన్ డీపీఆర్ పురోగతిపై సమీక్షించిన మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ, సీడీఎంఏ డాక్టర్ టి.కె.శ్రీదేవి

**వరంగల్ ఎంజీఎం, నవంబర్ 20 (జనంసాక్షి):** వరంగల్ నగరంలో వర్షపు నీటి నిర్వహణ, ముంపు సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా ప్రతిపాదించిన స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణానికి సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) పురోగతిపై రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ, కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) డాక్టర్ టి.కె.శ్రీదేవి శుక్రవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి బల్దియా ప్రత్యేకాధికారి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీడీఎంఏ మాట్లాడుతూ నగరంలోని ప్రధాన నాలాలైన వడ్డేపల్లి నాలా, బొంది వాగు నాలా, చిన్న వడ్డేపల్లి నాలాలను పటిష్టంగా అభివృద్ధి చేయాలని సూచించారు. భవిష్యత్తులో కురిసే భారీ వర్షాల వల్ల వరద నీరు నిలిచిపోకుండా, సాఫీగా మళ్లించేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని స్పష్టం చేశారు. ముంపు ప్రాంతాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు నివారణ చర్యలు చేపట్టడంతో పాటు, నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా నాలాల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రత్యేకాధికారి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ కమిషనర్ వెంకన్న మాట్లాడుతూ నగరంలోని ప్రధాన నాలాల స్థితిగతులు, ముంపు ప్రాంతాలు, వరద నీటి మళ్లింపునకు అవసరమైన చర్యలను వివరించారు. స్ట్రామ్ వాటర్ డ్రైన్ డీపీఆర్‌లో అవసరమైన ప్రతిపాదనలను పొందుపరిచినట్లు తెలిపారు.





# పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి భరోసా

### శాంతాపూర్, కోలారిలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### ప్రతి పేద కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది: డీసీసీ అధ్యక్షుడు డా. నరేష్ జాదవ్





**గుడిహత్నూర్: నవంబర్ 20 (జనం సాక్షి)** పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించి ఆర్థికంగా అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సహాయం అందిస్తోందని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డా. నరేష్ జాదవ్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలంలోని శాంతాపూర్, కోలారి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. శాంతాపూర్ గ్రామానికి చెందిన లగాడే ఈశ్వర్‌కు రూ.60 వేల చెక్కును, కోలారి గ్రామానికి చెందిన ముండే నందకిషోర్‌కు రూ.60 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా డా. నరేష్ జాదవ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. ఇందిరమ్మ కుటుంబ బీమా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ వినియోగానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ, రైతు భరోసా, ఆసరా పింఛన్లు వంటి పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరంతరం కృషి చేస్తారని తెలిపారు. ప్రజల కష్టాల్లో తోడుగా నిలవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తొడసం దౌలత్ రావు, శాంతాపూర్ సర్పంచ్ సబ్లే పత్తు సింగ్, ఉప సర్పంచ్ కరాడ్ రవి, మండల ఉపాధ్యక్షులు మొయితే మారుతి, దుబ్కాక నరేష్, సూర్యగూడ సర్పంచ్ రహీం, ఉమ్రి సర్పంచ్ భరత్, మండల మైనార్టీ అధ్యక్షుడు సమీర్ ఖాన్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ నాగ్ నాథ్ అప్ప, కోలారి మాజీ సర్పంచ్ బాలాజీ పటేల్, ఆడే జైపాల్, బోరిగాం మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ రెడ్డి, బ్రహ్మానంద్, కాగ్నే రామ్ కిషన్, శ్యామ్, యోగి, మండల పీఏసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ జీవిత బీమా.. కుటుంబానికి ధీమా

### ఇచ్చోడ మండల ఏంఆర్ఓ ఇమ్రాన్ ఖాన్

### దుబార్ పేట్ గ్రామపంచాయతీ సర్పంచ్ కత్లే ప్రవీణ



**బజార్హత్నూర్ /ఇచ్చోడ (జనం సాక్షి)** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం లోని దుబార్ పేట్ గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంను కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించబడుతుంది. ఈ నమోదు కార్యక్రమం నేటి నుంచి నెల రోజుల పాటు కొనసాగుతుంది. కావున గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ వివరాలను నమోదు చేసుకోవాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము ఈ కార్యక్రమంలో సర్పంచ్ కత్లే ప్రవీణ డిప్యూటీ తహసీల్దార్ జాదవ్ రమేష్ మండల్ స్పెషల్ ఆఫీసర్ రామారావు ఎంపీవో సుధాకర్ రెడ్డి కార్యదర్శి జాదవ్ హిమబిందు ఆరేటర్ సాయి. వార్డ్ మెంబర్స్ పవన్ భీంబాయి ఇసరుబాయి జోతి విఠల్‌లు పాల్గొన్నారు.

# గ్రామంలో షెడ్ నిర్మించాలని

### మాజీ ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన గ్రామస్థులు



**జైనూర్ నవంబర్ 20,(జనం సాక్షి)** మండలం, భూసిమెట్ట ముక్కెరగూడ గ్రామంలో కమ్యూనిటీ షెడ్ అవసరాల నిమిత్తం షెడ్ నిర్మించేలా చొరవ చూపాలని కోరుతూ గ్రామస్థులు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే ఆత్రం సిక్కుని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు తమ సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్తూ.. గ్రామంలో సరైన షెడ్ లేకపోవడం వల్ల వర్షాకాలం, ఎండాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. ప్రభుత్వంతో మాట్లాడి, సంబంధిత అధికారుల ద్వారా గ్రామానికి శాశ్వత షెడ్ మంజూరయ్యేలా కృషి చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు మాట్లాడుతూ.. గ్రామస్థుల సమస్య న్యాయమైనదని, ఈ విషయాన్ని ప్రభుత్వం మరియు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి షెడ్ నిర్మాణం జరిగేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపటేల్ ఆత్రం మన్కుశవ్.సిపిరవ్ కట్టి రావు, భాపూరవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళా నేతపైనే ఈడీ దాడులెందుకు?

### ప్రజలు అన్నీ గమనిస్తున్నారు: మాజీ ఎమ్మెల్యే రేఖా నాయక్



**ఖానాపూర్, నవంబర్ 20 (జనం సాక్షి)** ప్రజల్లో తనకు పెరుగుతున్న రాజకీయ ఆదరణను తట్టుకోలేకనే తన నివాసంపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాడులు జరుగుతున్నాయని ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే అజ్మీరా రేఖా నాయక్ ఆరోపించారు. శుక్రవారం ఆమె నివాసంలో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాల అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ పలు కీలక విషయాలను వెల్లడించారు. చట్టం ముందు అందరూ సమానులేనని పేర్కొన్న రేఖా నాయక్, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో టెండర్ రూపంలో తమ రైస్ మిల్లు గిడ్డంగిలో నిల్వ ఉంచిన ధాన్యానికి సంబంధించి ప్రభుత్వానికి రూ.12 కోట్లు బాకీ ఉన్నట్లు తెలిపారు. అయితే ప్రభుత్వం ఆ మొత్తాన్ని రెట్టింపు చేసి రూ.24 కోట్లు చెల్లించాలని ఆదేశించడంతో నిల్వ ఉన్న ధాన్యం కదలకుండా ఉండిపోయి భారీగా నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నష్టాన్ని పూడ్చకుండా బకాయిలు చెల్లించాల్సిందేనంటూ రాష్ట్రవ్యాప్తంగా 140 మందికి పైగా మిల్లర్లపై కేసులు నమోదు చేశారని వివరించారు.

**నన్నే ఎందుకు టార్గెట్ చేస్తున్నారు?** "రాష్ట్రంలో ఇంతమంది మిల్లర్లపై కేసులు ఉంటే, కేవలం ఒక మహిళా మాజీ ఎమ్మెల్యే, గిరిజన తెగకు చెందిన నాయకురాలైన నాపైనే ఎందుకు ఈడీ దాడులు నిర్వహిస్తున్నారో ప్రజలంతా గమనిస్తున్నారని ఆమె అన్నారు. ఈడీ దాడులకు తాము భయపడేది లేదని, ప్రభుత్వానికి చెల్లించాల్సిన అసలు, బాకీ మొత్తాన్ని త్వరలోనే చెల్లిస్తామని స్పష్టం చేశారు.

**ప్రజాసేవకే జీవితం అంకితం:** అధికార, ప్రతిపక్ష పార్టీలనే భేదం లేకుండా తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని, తాను ఏనాడూ ఎవరినీ మోసం చేయలేదని రేఖా నాయక్ అన్నారు. ప్రజల మనసులను గెలుచుకున్న నాయకురాలిగా నాకు పేరుంది. ఇలాంటి దాడులతో నన్ను అడ్డుకోలేరు, పైగా రాజకీయాల్లో మరింత ధైర్యంగా ముందుకు సాగుతాను. నా చివరి శ్వాస వరకు ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటాను అని ధీమా వ్యక్తం చేశారు. తన జీవితం ప్రజాసేవకే అంకితమని, రాబోయే రోజుల్లో ప్రజల ఆశీస్సులతో మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గానికి మరింత సేవ చేస్తానని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# రాష్ట్రస్థాయి ఉత్తమ స్టోరీ అవార్డుతో సందీప్‌కు గుర్తింపు



**రెబ్బెన,నవంబర్20(జనంసాక్షి):** ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కథనాల రూపంలో సమాజం ముందుంచుతున్న పాత్రికేయుడు సందీప్‌కు రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభించింది. ఆయన రాసిన ప్రత్యేక కథనానికి రాష్ట్రస్థాయి ఉత్తమ స్టోరీ అవార్డు లభించడంతో ప్రజాపక్షం కుటుంబం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రజాపక్షం కార్యాలయంలో సందీప్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సురేష్, ఆసిఫాబాద్ జిల్లా కరస్పాండెంట్ సంజీవ్ కుమార్‌తో పాటు ప్రజాపక్షం మండల రిపోర్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సందీప్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజా సమస్యలను గుర్తించి, వాటి మూలాలను పరిశీలిస్తూ వాస్తవాలను సమాజం ముందుకు తీసుకురావడం పాత్రికేయుల బాధ్యత అని పేర్కొన్నారు. ఈ క్రమంలో సందీప్ చేసిన కృషికి రాష్ట్రస్థాయి ఉత్తమ స్టోరీ అవార్డు దక్కడం అభినందనీయమన్నారు. జిల్లా స్థాయిలో పనిచేస్తూ రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడం ఆసిఫాబాద్ జిల్లా పాత్రికేయ రంగానికి గర్వకారణమని అన్నారు. పాత్రికేయ రంగంలో లభించే ప్రతి గుర్తింపు మరింత బాధ్యతను పెంచుతుందని, ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావాలని సూచించారు. భవిష్యత్తులోనూ మరిన్ని మంచి కథనాలు రాస్తూ ఉన్నత స్థాయి అవార్డులు అందుకోవాలని సందీప్‌ను ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రజాపక్షం కుటుంబ సభ్యుల మధ్య ఆనందోత్సాహాలతో జరిగింది.

# జాతీయ రహదారిపై రాళ్ల లారీ బీభత్సం

### కవరు లేకుండా రాళ్ల తరలింపు.. వెనుక వాహనదారులకు ప్రాణభయం!



**ముధోల్ నవంబర్ 20,(జనంసాక్షి)** నిర్మల్ జిల్లా ముధోల్: ముధోల్-- బాసర మధ్యనున్న 61వ జాతీయ రహదారిపై వాహనదారుల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. శుక్రవారం మధ్యాహ్నం టాక్లి సమీపంలో ఎలాంటి రక్షణ ఏర్పాట్లు లేకుండా పెద్దపెద్ద రాళ్లను తరలిస్తున్న లారీ వాహనదారులను భయాందోళనకు గురిచేసింది. టీఎస్ 31 టీ 3164 నంబరు గల లారీలో రాళ్లు కిందపడకుండా అడ్డుకట్టలు ఏర్పాటు చేయకపోవడంతో పాటు, పైన కప్పు కూడా లేకుండానే రాళ్లను తరలిస్తున్నారు. ప్రయాణ సమయంలో రాళ్లు జారిపడి వెనుక వచ్చే వాహనాలపై పడితే ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారిపై ఇంతటి నిర్లక్ష్యంగా రాళ్లను తరలించడంపై వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, లారీ యజమాని, నిర్వాహకులపై చర్యలు తీసుకోవడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# కోరం లేక ప్రత్యేక సర్వసభ్య సమావేశం వాయిదా

- 30 గ్రామాల సర్పంచ్లకు ఆరుగురు సర్పంచులు మాత్రమే హాజరు
- వాయిదా వేస్తున్నట్లు ప్రకటించిన ఎంపీడీవో వెంకట సాయి శివానంద్




**చెన్నారావుపేట, నవంబర్ 20 ( జనం సాక్షి):** కోరం లేకపోవడంతో ప్రత్యేక సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి బాలాజీ అధ్యక్షతన ప్రత్యేక సర్వ సభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులతో పాటు మండలంలోని 30 గ్రామాల సర్పంచులు హాజరు కావాల్సి ఉంది. కానీ అక్కల్ చెడ గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి, గొల్ల భామ తండా సర్పంచ్ గుగులోత్ బాలు నాయక్, జల్లి గ్రామ సర్పంచ్ యాట సుధాకర్, పత్తి నాయక్ తండ సర్పంచ్ జాటోత్ పట్నీ, తిమ్మరాయిని పహాడ్ సర్పంచ్ ధారావత్ రమేష్, తోపన గడ్డ తండా సర్పంచ్ బానోతు శారదలు ఆరుగురు మాత్రమే హాజరయ్యారు. మిగతా 24 గ్రామాల సర్పంచులు హాజరు కాలేదు. పూర్తిస్థాయి కోరం లేకపోవడంతో ఎంపీడీవో వెంకట సాయి శివానంద్ మండల ప్రత్యేక సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేశారు. తదుపరి తేదీని త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాల్సిన గ్రామాల సర్పంచులు ప్రత్యేక సర్వసభ్య సమావేశానికి హాజరు కాకపోవడంతో గ్రామాల అభివృద్ధి పై వారికి ఎంత చిత్తశుద్ధి ఉందో స్పష్టంగా అర్థమవుతుందని పలువురు విస్మయం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ భూక్య గోపాల్ నాయక్, మండల పంచాయతీ అధికారి తండ జగదీష్, మండల పరిషత్ సూపరిండెం ట్ ఆయే షా పర్వీన్, మండల విద్యాశాఖ అధికారిని పాపమ్మ, మండల పశు వైద్యాధి కారి జునేద్ ఖాన్, వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ రెడ్డి, ఏపీవో అరుణ, మత్స్య శాఖ అధికారి యశ్వంత్, పిఆర్ ఏఈ ఉదయ్ కుమార్, మిషన్ భగీరథ ఇంఛార్జ్ ఏఈ రణధీర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధ, విద్యుత్ ఏఈ సంపత్, గురిజాల ఎం ఎల్ హెచ్ పి సహజ, జూనియర్ అసిస్టెంట్లు అనిల్ కుమార్, షాదాబ్,తదితరులు పాల్గొన్నారు.

# పరకాల పూర్వ వైభవం ఏమైంది?

### ఏడు మండలాల కేంద్రానికి ఈ దుస్థితి ఎందుకు? - గండె వెంకటేశ్వర్లు



**పరకాల, నవంబర్20, (జనంసాక్షి):** ఒకప్పుడు పట్టణమా? ఇప్పుడు పల్లెటూరాయేనా? అనే పరిస్థితిలో పరకాల ఉందని పరకాల మండల ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గండె వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు.ఏడు మండలాలకు కేంద్రబిందువైన పరకాలకు ఈ దుస్థితి ఎందుకు వచ్చిందో, అభివృద్ధికి రాజకీయ అడ్డంకులా? పాలకుల నిర్లక్ష్యమా? అని ఆయన ప్రశ్నించారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఒకప్పుడు ప్రత్యేక వాణిజ్య కేంద్రంగా పేరుగాంచిన పరకాల నేడు అభివృద్ధిలో వెనుకబడటం బాధాకరమన్నారు. దామెర, ఆత్మకూరు, శాయంపేట, రేగొండ, మొగుళ్లపల్లి, కమలాపూర్, భూపాలపల్లి, కాటారం తదితర ప్రాంతాల ప్రజలకు విద్య, వైద్యం, వ్యవసాయం, ఎరువులు, పురుగుమందులు, కిరాణా, వస్త్రాలు, వివాహాది శుభకార్యాల కొనుగోళ్లకు పరకాలే ప్రధాన కేంద్రంగా ఉండేదని గుర్తుచేశారు.చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రతిరోజూ వేలాదిమంది పరకాలకు వచ్చి వ్యాపార లావాదేవీలు నిర్వహించేవారని, ఒకప్పుడు వ్యాపారాలతో కళకళలాడిన పరకాల నేడు తన పూర్వ వైభవాన్ని కోల్పోతుందన్నారు.ఏడు మండలాలకు కేంద్రంగా ఉన్న పరకాలలో పారిశ్రామిక అభివృద్ధి ఎందుకు జరగడం లేదని, మెరుగైన రహదారులు, ఆధునిక మార్కెట్ సదుపాయాలు, నాణ్యమైన విద్య, వైద్య సదుపాయాలు, యువతకు ఉపాధి అవకాశాలు ఎందుకు అందుబాటులోకి రావడం లేదని ప్రశ్నించారు.భౌగోళికంగా, వాణి జ్యపరం గా ప్రజా అవసరాల పరంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన పరకాలకు జిల్లా హోదా ఎందుకు దక్కలే దని, జిల్లా ఏర్పాటు సమయంలో పరకాలను పరిగ ణనలోకి తీసుకోకపోవడానికి గల కారణాలను ప్రజలకు వివరించాల్సిన అవ సరం ఉందన్నారు.పరకాల అభివృద్ధి విషయ ంలో రాజకీయ పార్టీల మధ్య సమన్వయం అవసరమని, ఎన్నికల సమయం లో హామీలు ఇవ్వడం కాకుండా వాటిని కార్యరూపంలో పెట్టాలని సూచించారు.పరకాల ప్రజలకు కావాల్సింది రాజకీయ విమర్శలు కాదు, అభివృద్ధిపై స్పష్టమైన కార్యాచరణ అని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి పర కాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి, దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళిక ను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# గంజాయి ముఠాని అరెస్ట్ చేసిన శాయంపేట పోలీసులు

- మాదక ద్రవ్యాల రహిత సమాజమే మా లక్ష్యం సిఐ సుధాకర్ రెడ్డి




**శాయంపేట ,నవంబర్ 20 (జనం సాక్షి)** శాయంపేట పోలీసులు శాయంపేట బొడ్రాయి సెంటర్ వద్ద పెట్రోలింగ్ చేయుచుండగా ప్రగతిసింగారం గ్రామానికి చెందిన మోరే శివాజీ అనువ్యక్తి ,షేక్ అబ్బాస్ వెస్ట్ బెంగాల్, రాకేష్రాయ్ ఒడిశా కు చెందిన అను వారిదగ్గర నుండి గంజాయిని ఒడిశా నుండి తక్కువ ధరకి కొని తీసుకొని వచ్చి ఎక్కువ ధరకి అమ్ముతుండగా ,శివాజీ అనువ్యక్తి శాయంపేటకి చెందిన మైనర్ బాలుడికి అమ్ముతుండగా శాయంపేట పోలీసులు పట్టుకోగ వారి వద్ద నుండి 61.47 గ్రాముల ఎండు గంజాయి, 3 మొబైల్ ఫోన్స్, మరియు ఒక పల్సర్ బైక్ స్వాధీనం చేసుకొని ఎస్సై జక్కుల పరమేశ్వర్ కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. శాయంపేట సిఐ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. గంజాయి అక్రమంగా సరఫరా చేయడం, రవాణా చేయడం, నిల్వ ఉంచడం మరియు విక్రయించడం వంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు వెంటనే తమ అక్రమ కార్యకలాపాలను నిలిపివేయాలి అని హెచ్చరించారు.గంజాయి సరఫరా చేసే వ్యక్తులు, విక్రయించే పెడ్లర్లు, వారికి సహకరించే వ్యక్తులు మరియు ఈ అక్రమ వ్యాపారంలో భాగస్వాములయ్యే వారిపై శాయంపేట పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు.ఇకపై ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు అన్నారు. నిందితులను గుర్తించి, ఆధారాల ప్రకారం ఎన్ డి పి ఎస్ చట్టం కింద కఠినమైన కేసులు నమోదు చేసి, చట్టప్రకారం అరెస్టులు మరియు ఇతర కఠిన చర్యలు తీసుకోబడతాయి అన్నారు.ఇది సాధారణ హెచ్చరిక కాదు , గంజాయి అక్రమ వ్యాపారానికి పాల్పడే వారందరికీ శాయంపేట పోలీసుల హెచ్చరిక అన్నారు.గంజాయి సరఫరా వద్దు ,గంజాయి విక్రయాలు వద్దు, యువత భవిష్యత్తును నాశనం చేయవద్దు అన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజమే మా లక్ష్యం అని శాయంపేట సీఐ సుధాకర్ రెడ్డి తెలిపారు.

## మృతుడి కుటుంబానికి రూ. 29 వేలు అందజేత



**చెన్నారావుపేట, నవంబర్ 20 ( జనం సాక్షి):** మండలంలోని అమీనాబాద్ గ్రామంలో సూర్యోదయ శ్రమశక్తి సంఘం సభ్యుడు సొరపు సారయ్య గత కొద్ది రోజుల క్రితం మృతి చెందాడు.అతనికి సూర్యోదయ శ్రమ శక్తి సంఘం తరపున డెత్ క్లెయిమ్ కు సంబంధించిన రూ.29వేలు బాధిత కుటుంబానికి శుక్రవారం సంఘం ఉపాధ్యక్షులు ఆకులపల్లి రవికుమార్ అందజేశారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు సొరపు సదయ్య, సప్పట్ల రవికుమార్, అక్షిత్, అకౌంటెంట్ జన్ను నరేష్, సభ్యులు, పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**దేవరుప్పుల, నవంబర్ 20 (జనం సాక్షి):** దేవరుప్పుల మండలం కొలుకొండ గ్రామంలోని వినాయక ఫంక్షన్ హాల్లో పాలకుర్తి మండలం శాతపురం గ్రామ సర్పంచ్ లోనే శ్రీనివాస్ కుమార్తె కల్యాణి, ప్రశాంత్ల వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులు కల్యాణి--ప్రశాంత్లను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారికి వివాహ శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతన దంపతుల జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోయాదగిరిగుట్ట దేవస్థాన పాలకమండలి సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దావెర అనిల్ కుమార్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రి సహాయ నిధి పేదలకు వరం

### ఖాదర్ పేట గ్రామ సర్పంచ్ గూడ సంధ్య మహేందర్



**చెన్నారావుపేట, నవంబర్ 20 ( జనం సాక్షి):** ముఖ్య మంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం లాంటిదని ఖాదర్ పేట గ్రామ సర్పంచ్ గూడ సంధ్య మహేందర్ అన్నారు. మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సహకారంతో చింతం యువరాణికి రూ.38 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు అయింది. శుక్రవారం ఆ చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ చాపల మధుకర్, వార్డు సభ్యులు పెండ్లి ఐలయ్య, అరిగిల రాజేష్, ఉప్పుల దేవేందర్, నాయకులు పెండ్లి మల్లయ్య, పెండ్లి రాజేందర్, చింతం సతీష్, గూడ రవీందర్, కూస కర్ణాకర్, గూడ మల్లయ్య, కొత్తపెల్లి వెంకటేష్, కేశపాక శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## సాయి కిరణ్ కుటుంబానికి సాగరన్న చేయూత

### బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేత



**దండేపల్లి, నవంబర్ 20 (జనంసాక్షి )**మానవతా దృక్పథంతో ఆపదలో ఉన్న కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు అండగా నిలిచారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాజీ డీసీసీ నాయకురాలు సురేఖ ఆదేశాల మేరకు దండేపల్లి మండలంలోని నాగసముద్రం గ్రామంలో ఇటీవల మృతి చెందినకాసారపు సాయి కిరణ్ కుటుంబాన్ని శుక్రవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి మనోధైర్యం కల్పించారు. అనంతరం కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ దేవా లక్ష్మణ్, అనివేని తిరుపతి, బొంగం నరేష్ గౌడ్, బొంగం శ్రీనివాస్ గౌడ్, కత్తర్ల కుమార్ తేజ, గడ్డం రవి గౌడ్ సంగ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

### 26న జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా జయప్రదం చేయండి

### బి కె యం యు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు




**ఎల్క తుర్తి నవంబర్ 20 జనం సాక్షి** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి పకడ్బందీగా అమలు జరపాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఎల్కతుర్తి బస్టాండ్ కూడలిలో విలేకర్ల సమావేశములో అన్నారు ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్రాములు మాట్లాడుతూ అనేక పోరాటాలు చేసి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి వివిజి రామ్ జీ తెచ్చి వ్యవసాయ కార్మికుల ఉపాధి హక్కును కేంద్ర ప్రభుత్వం దెబ్బతీసిందన్నారు. ఇప్పటికైనా ఎంజి నరే గాను పునరుద్ధరించి కేంద్ర బడ్జెట్ లో నిధులను పెంచి సంవత్సరంలో 200 రోజులు పనులు కలిగించి రోజుకు 700 కూలి ఇవ్వాలన్నారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల ముందు వ్యవసాయ కార్మికులకు చేసిన వాగ్దానాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు జరపాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి రూ.12వేలుఇస్తామన్న ఆర్థిక సహాయం మూడేళ్లు కావస్తున్న ఇప్పటి వరకు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో తీవ్రమైన కరువు పరిస్థితి నెలకొన్నందున యుద్ధ ప్రాతిపదికన కరువు నివారణ చర్యలు చేపట్టాలని, 14 రకాల నిత్యవసర సరుకులు చౌక డిపోల ద్వారా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ కార్మికుల డిమాండ్స్ సాధనకై ఈ నెల 26 న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మహాసభలు జనవరి 9 నుండి 11 వరకు కరీంనగర్ జిల్లా జమ్మికుంట లో జరిగనున్నాయని మహాసభల జయప్రదానికై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు. సీపీఐ జిల్లాకార్యదర్శి కర్రె బిక్షపతి ప్రసంగిస్తూవ్యవసాయ కార్మికుల పోరాటాలకు సిపిఐ అండగా ఉంటుంద న్నారు. భూమికోసం భుక్తి కోసం సామాజిక న్యాయం కోసం పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కర్రె లక్ష్మణ్ ప్రసంగిస్తూ గ్రామ గ్రామాన సంఘ సభ్యత్వాన్ని చేర్పించి గ్రామ కమిటీల నిర్మాణం చేయాలన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సంఘ నాయకులు ఏదునూరు వెంకట్రాజం, బత్తిని సదానందం, గోకల రాజయ్య, పసునూరి సునీల్, బండ్లోజు రాజమణి,మునిగాల స్వామి, యాఖూబ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన చల్లా



**పరకాల, నవంబర్ 20,(జనంసాక్షి):** పరకాల పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు దగ్గు రాజేశ్వర్ రావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులుగా రాయరాకుల రవీందర్



**ఆత్మకూర్ , నవంబర్ 20 (జనం సాక్షి)** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులుగా రాయరాకుల రవీందర్ ను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సందగిరి రజినీకాంత్ శుక్రవారం రోజు నియామకం చేయడం జరిగింది. నా నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు పొడిచెట్టి గణేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్సడ్ల సదానందం, మండల అధ్యక్షుడు ఎండి బాబు మియా, ప్రధాన కార్యదర్శి దొంకదువ్వ రాజన్నకి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. తెలంగాణ ఉద్యమకారుల హక్కుల కోసం నా వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేస్తున్నాను.

## దరఖాస్తుల స్వీకరణను పరిశీలించిన సబ్ కలెక్టర్



**కాళేశ్వరం , నవంబర్ 20 , ( జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు జీవిత బీమా భద్రత కల్పించడమే లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరూ అవసరమైన పత్రాలతో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను కాటారం సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా దరఖాస్తుల స్వీకరణ విధానం, లబ్ధిదారుల వివరాల నమోదు, డేటా ఎంట్రీ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరి దరఖాస్తులను నిబంధనల ప్రకారం స్వీకరించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ సుధీర్,మండల పంచాయతీ అధికారి ప్రకాష్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి డి. శ్రీధర్, జీపీ ఓ శ్యామ్, ఆపరేటర్ సాయికిరణ్ మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞానానికి దేవాలయాలు - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### విద్యార్థులు, నిరుద్యోగ యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** గ్రంథాలయాలు విజ్ఞానానికి దేవాలయాలని, విద్యార్థులు, నిరుద్యోగ యువత తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు గురువారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజాబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు గ్రంథాలయాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయ భవనంపై అదనపు అంతస్తు నిర్మాణానికి రూ.1 కోటి నుంచి రూ.1.20 కోట్ల వరకు నిధులు సమకూర్చి డిజిటల్ లైబ్రరీ, ఆధునిక రీడింగ్ హాల్ ఏర్పాటు చేస్తామన్నారు. సీఎస్ఆర్ నిధులతో భూపాలపల్లి గ్రంథాలయాన్ని ఆదర్శ గ్రంథాలయంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా కథలు, చరిత్ర, ఆర్థికశాస్త్రం, విజ్ఞానశాస్త్రం వంటి పుస్తకాలు చదవాలన్నారు. ప్రతిరోజూ 20 నుంచి 30 నిమిషాలు పఠనానికి కేటాయించి, నెలకు ఒక పుస్తకమైనా పూర్తి చేయాలని సూచించారు. మొబైల్, సోషల్ మీడియా, రీల్స్‌తో సమయం వృథా చేయవద్దన్నారు. అవసరమైన పుస్తకాల జాబితా ఇస్తే కొనుగోలు చేసి అందుబాటులో ఉంచుతామన్నారు. చైర్మన్ కోట రాజబాబు మాట్లాడుతూ నవంబర్ 14 నుంచి వారం రోజులపాటు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, రంగోలి పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా గ్రంథాలయానికి 10 కంప్యూటర్లు అందించిన మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని 12 గ్రంథాలయాల్లో పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, అనుమతి పొందిన 26 గ్రామీణ రీడింగ్ రూమ్‌లకు నిధులు, పుస్తకాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. మంత్రి శ్రీధర్ బాబు అందించిన పోటీ పరీక్షల పుస్తకాలను కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, అధికారులు, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, యువత, పాఠకులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా

### నవంబర్ 19 నుంచి డిసెంబర్ 18 వరకు దరఖాస్తుల స్వీకరణ

### 18 నుంచి 59 ఏళ్లలోపు వయస్సు ఉన్నవారికి అవకాశం

### ప్రతి కుటుంబంలో సంపాదించే ఒకరికి మాత్రమే బీమా సౌకర్యం



**చిట్యాల, నవంబర్ 20 (జనం సాక్షి):**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం (ఖఐజీవీ) నమోదు కార్యక్రమం చిట్యాల మండలంలో ప్రారంభమైంది. ఈ నెల 19 నుంచి డిసెంబర్ 18వ తేదీ వరకు నాలుగు విడతల్లో గ్రామాల వారీగా నమోదు ప్రక్రియ నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) తెలిపారు.ఈ పథకం ద్వారా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించనున్నారు. ఇప్పటికే ప్రభుత్వ జీవిత బీమా లేదా ఇలాంటి ఇతర పథకాల పరిధిలో లేని కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుంది. ప్రతి కుటుంబం నుంచి సంపాదించే ఒకరికి మాత్రమే బీమా సౌకర్యం కల్పిస్తారునమోదు చేసుకునే వ్యక్తి వయస్సు 18 నుంచి 59 సంవత్సరాల మధ్య ఉండాలి. 1967 నవంబర్ 19 నుంచి 2008 నవంబర్ 18 మధ్య జన్మించిన వారు అర్హులు. వయస్సు నిర్ధారణకు ఆధార్ కార్డులోని పుట్టిన తేదీని ప్రామాణికంగా తీసుకుంటారు. ఆధార్‌లో పుట్టిన సంవత్సరం మాత్రమే నమోదై ఉంటే జూలై 1వ తేదీని జన్మదినంగా పరిగణిస్తారు. ఆధార్‌లో పుట్టిన తేదీ తప్పుగా ఉంటే ముందుగా ఆధార్ సేవా కేంద్రంలో సరిచేసుకోవాలని సూచించారు. కావున అర్హత కలిగిన రేషన్ కార్డు కుటుంబాల సభ్యులు తమ గ్రామ పంచాయతీలలో నిర్వహించే నమోదు కార్యక్రమంలో పాల్గొని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, క్లస్టర్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి నమోదు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం



**దండేపెల్లి నవంబర్ 20 (జనం సాక్షి )**దండేపల్లి మండలం, గూడెం సెక్టార్ పరిధిలోని అల్లిపూర్ గ్రామంలో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా వీ=నా గారు మాట్లాడుతూ, బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల ఆడపిల్లల ఆరోగ్యం, భవిష్యత్తు దెబ్బతింటాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాలికల విద్యను ప్రోత్సహించాలని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దండేపల్లి గారు, గ్రామ సర్పంచ్ కొత్తపల్లి కల గారు, ఉప సర్పంచ్ తోట శ్రీధర్, వార్డు సభ్యులు, మాజీ చైర్మన్ కోట్నాక తిరుపతి, ఆర్థిక అక్షరాస్యత నిపుణురాలు లిప్సిక పంచాయతీ సెక్రటరీ లావణ్య, అంగన్‌వాడీ టీచర్ (ూఔ) చీ. పద్మ మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలు పోయాకే అధికారులు స్పందిస్తారా

### నీరుకుళ్ళ బ్రిడ్జి రోడ్డుపై ప్రమాదాలకు ఎవరు బాధ్యత వహిస్తారు



**ఆత్మకూరు, నవంబర్ 20 (జనం సాక్షి):** దామెర మొగిళిసిపియుఎస్ఐ (డిబిఎస్వి) హనుమకొండ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఆత్మకూరు నుండి నీరుకుళ్ళ బ్రిడ్జి మీదుగా పత్తిపాక వరకు వెళ్లే రహదారి కంకర, ఇసుకతో ప్రమాదకరంగా మారింది. శ్రీ వెంకటేశ్వర స్ట్రోల్ క్రషర్ కు సంబంధించిన లారీలు, టిప్పర్ల రాకపోకల కారణంగా బ్రిడ్జి సమీపంలో రోడ్డంతా కంకర, ఇసుక పేరుకుపోయి వాహనదారులు, ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికే పలువురు ప్రమాదాలకు గురై గాయపడినా సంబంధిత అధికారుల్లో చలనం లేకపోవడం సిగ్గుచేటు.క్రషర్ కంపెనీ లాభాల కోసం ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టడం ఎంతవరకు సమంజసం? రోడ్డుపై కంకర, ఇసుక పడకుండా చూడాల్సిన బాధ్యత కంపెనీ యాజమాన్యంపై లేదా ఆర్ అండ్ బీ అధికారులు ఇకనైనా నిద్ర వీడి వెంటనే రోడ్డుపై పేరుకుపోయిన కంకర, ఇసుకను తొలగించాలి. ఎస్వీసీ కంపెనీ యాజమాన్యాన్ని హెచ్చరించి, ఇకపై రోడ్డుపై కంకర, ఇసుక పడకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. నిర్లక్ష్యం కొనసాగితే కంపెనీపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి.ప్రజల ప్రాణాల కంటే కంపెనీల లాభాలే ముఖ్యమా? ప్రమాదం జరిగి ప్రాణనష్టం జరిగిన తర్వాత స్పందించడం కాదు, ముందే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పిట్టల రాజమౌళి దళిత బహుజన కూలీ రైతు వరంగల్ ఉమ్మడి జిల్లా కన్వీనర్, జిల్లా నాయకులు ముక్కెర సదానందం, కాడబోయిన మొగిలి, బాపట్ల యుగేందర్, తాళ్లపల్లి స్వామి, దొంక దువ్వ రాజయ్య, జన్ను అనిల్, శనిగరపు బిక్షపతి, ఈర్ల సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జీవితానికి ధీమా ఇందిరమ్మ బీమా

### బచ్చన్నపేట సర్పంచ్ అల్వాల నర్సింగరావు



**బచ్చన్నపేట ( జనం సాక్షి):** జీవితానికి ధీమా ఇందిరమ్మ బీమా అని బచ్చన్నపేట సర్పంచ్ అల్వాల నర్సింగరావు ఎంపీడీవో లావణ్య అన్నారు. శుక్రవారంబచ్చన్నపేట గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లావణ్య ఎంపీఓ కృష్ణవేణి పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ సంబంధిత అధికారులు వార్డు సభ్యులు పురాణం శ్రీనివాస్.నవ్య అనిల్. గంధ మల్ల మాధవి మహేష్. గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొండ శకుంతల. చిలుముల సుధాకర్ రెడ్డి. బీమా నమోదు పత్రాలు సర్పంచ్ అల్వాల నర్సింగరావు ఎంపీడీవో చేతుల మీదుగా అందుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పథకం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.తెల్ల రేషన్ కార్డు కలిగి, 59 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ పథకం పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే గొప్ప సంక్షేమ కార్యక్రమంఅని ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# నల్లబెల్లిని కరువు మండలంగా ప్రకటించాలి

### ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్‌కు కాంగ్రెస్ నాయకుల వినతి



**నల్లబెల్లి, నవంబర్ 20 (జనంసాక్షి):** నల్లబెల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించేలా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని కాంగ్రెస్ నాయకులు జిల్లా కలెక్టర్ సత్య శారదను కోరారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చిట్యాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని 29 గ్రామ పంచాయతీల పరిధిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురవకపోవడంతో పంటల సాగుకు తీవ్ర ఆటంకం ఏర్పడిందన్నారు. ఇప్పటికే సాగు చేసిన పంటలు సైతం నీటి కొరతతో ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.పెట్టుబడులు పెట్టి వ్యవసాయం చేసినా ఆశించిన దిగుబడులు రాక రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితులు కొనసాగితే పశువులకు మేత, తాగునీటి సమస్యలు కూడా తలెత్తే ప్రమాదం ఉందని తెలిపారు .మండలంలోని అన్ని గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి వర్షపాతం, పంటల పరిస్థితి, సాగునీటి వనరులు, పంట నష్టాలపై సమగ్ర నివేదిక రూపొందించాలని కోరారు. ఆ నివేదిక ఆధారంగా నల్లబెల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించేందుకు అవసరమైన ప్రతిపాదనలను ఉన్నతాధికారుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అంగోతు భూల్‌సింగ్, కార్యదర్శి జెట్టి రామ్మూర్తి, బుచ్చిరెడ్డిపల్లి సర్పంచ్ భూక్య భద్రమ్మ బౌసింగ్, మొహర్తల మనోహర్‌రావు, గుగులోతు తారాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

### పరకాలలో సయ్యద్ జైద్ అబ్దుల్ ఖాదిర్ అల్ గిలాని జన్మదిన ఉత్సవాలు



**పరకాల,నవంబర్ 20,(జనంసాక్షి):** ఇరాక్ దేశంలోని రాజధాని బాగ్దాద్ నగరంలో గల విశ్వ ప్రసిద్ధిగాంచిన దర్గా షేక్ అబ్దుల్ ఖాదిర్ అల్ గిలాని గౌసే ఆజం దస్తగిర్ రహ్మతుల్లాహి అలైహి దర్గా పీఠాధిపతి, వారసుడు, ముని మనుమడు, సజ్జాదానషీన్ సయ్యద్ జైద్ అబ్దుల్ ఖాదర్ అల్ గిలానీ జన్మదిన ఉత్సవాలు పరకాల మదర్సాలో ఘనంగా జరిగాయి.షఫీ సర్కార్ జైదీ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో షఫీ సర్కార్ జైదీ గారు కేక్ కట్ చేసి మదర్సా విద్యార్థులకు బ్లాంకెట్లు పంపిణీతో పాటు పండ్లు, కేక్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మత గురువులు సయ్యద్ అజిజోద్దీన్, మదర్సా గురువు నసీం అక్తర్, మజీద్ ఇమామ్ లు అజాం మరియు ఇమామోద్దీన్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం జుమా నమాజు తరువాత షఫీ సర్కార్ జైదీ ఇంట్లో అందరికీ లంగర్ (అన్నదాన కార్యక్రమం) నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మత పెద్దలు మసూద్ అలీ, జాఫర్ రిజ్వి, జలాలోద్దీన్, బిస్మిల్లా షా ఖాద్రి దర్గా పీఠాధిపతులు ఇమ్రాన్ రాజా ఖాద్రి, సోహైల్ రాజా ఖాద్రి మరియు నాయకులు షబ్బీర్, సలీమ్, అజ్మతుల్లా, తాజోద్దీన్, బషీర్, మొహమ్మద్ అలీ, దావుద్, మాక్సూద్ అలీ, ఖాజా, షఫీఓద్దీన్, లతీఫ్, కలీమ్, సాదిక్, మక్బుల్, ఆష్టల్, నవీద్, కలీం మరియు మదర్సా విద్యార్థులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# కోయ్యూరులో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ప్రారంభం

### ముఖ్యఅతిథిగా పీఏ సి ఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య



**మల్హర్, నవంబర్ 20( జనం సాక్షి)**మండల పరది లోని కొయ్యూరు గ్రామపం చాయతీ ఆవరణలో శుక్రవారం రోజున కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య. కొయ్యూరు గ్రామపంచా యతీ లో దరఖాస్తుల స్వీకారణం కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం పాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ప్రజల సంక్షేమ కొరకు పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు సర్పంచ్.కొండ రాజమ్మ, తసీశిల్దార్ కె రవి కుమార్, ఎంపీడీఓ క్రాంతికుమార్, కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.

# తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

### జిల్లా వైద్య అధికారి డాక్టర్ మధుసూదన్



**మల్హర్, నవంబర్ 20(జనంసాక్షి)** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తాడిచెర్ల పీహెచ్ సినీ శుక్రవారం రోజు ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ డాక్టర్ మధుసూదన్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సందీప్. పీహెచ్ సి లో డిఎం హెచ్ ఓ ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బంది యొక్క హాజరు పట్టిక, ఓపి వివరాలు పేషంట్ల యొక్క వివరాలు మెడిసిన్ వివరాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించి ఆల్ నేషనల్ ప్రోగ్రామ్స్ గురించి ప్రాథమిక వైద్యాధికారి వినయ్ భాస్కర్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే సిబ్బంది సమయ పాలన పాటిం చాలని సిబ్బందిని హెచ్చరించారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి



**చెన్నారావుపేట, నవంబర్ 20 ( జనం సాక్షి):** నూతన వధూవరులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆశీర్వదించారు.చెన్నారావుపేట మండలంలోని ధర్మ తండా గ్రామపంచాయతీ పరిధిలోని నడిమి తండాకు చెందిన వార్డు సభ్యులు బోడ నరసింహ--శారద దంపతుల కుమార్తె మౌనిక, ప్రశాంత్‌ల వివాహ వేడుకకు శుక్రవారం హాజరై నూతన వధూవరులకు తన ఆశీర్వాదాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పెండెం రామానంద్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్, అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి, సర్పంచ్ బోడ రవి, మాజీ సర్పంచ్ మజ్జిగ రాంబాబు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మహమ్మద్ అమీరొద్దిన్, రాజు, శివ, బద్రు, తదితరులు పాల్గొన్నారు.

### శాయంపేటలో అభివృద్ధి పనులకు ముగ్గు పోత



**గీసుగొండ మండలం, నవంబర్ 20, (జనం సాక్షి).**గీసుగొండ, నవంబర్ 20: గీసుగొండ మండలంలోని శాయంపేట(హ) గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం ముగ్గు పోశారు. గ్రామ సర్పంచ్ గాలి యాకయ్య ఆధ్వర్యంలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాల, రైతు వేదిక వద్ద రూఫ్‌టాప్‌ల నిర్మాణం, డంపింగ్ యార్డ్ వద్ద పశువుల నీటి తొట్టి నిర్మాణ పనుల ప్రారంభానికి ముగ్గు పోశారు. ఈ కార్యక్రమంలో గీసుగొండ మండల ఎంపీడీవో శ్రీధర్ గౌడ్, ఈసీ శ్రీలత, టీఏ సుష్మ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాడి శివ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముంత ప్రకాష్, వార్డు సభ్యుడు జూల రమేష్, ఎఫ్ఏ జూల విజయ, గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.5 లక్షల జీవిత బీమా.. పేద కుటుంబాలకు భరోసా

**అర్హులైన ప్రతి ఒక్కరూ ఇందిరమ్మ బీమాలో నమోదు చేసుకోవాలి పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం**
**చెల్పూర్‌లో పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**
**కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి లబ్ధిదారులకు పత్రాల పంపిణీ**





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని శుక్రవారం గణపురం మండలం చెల్పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు బీమా నమోదు రసీదులను పంపిణీ చేశారు. గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను సందర్శించి నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగిన కుటుంబాల్లో 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. లబ్ధిదారుడు సాధారణ మరణం లేదా ప్రమాదవశాత్తు మరణించినా బాధిత కుటుంబానికి రూ.5 లక్షల బీమా పరిహారం నేరుగా బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని వివరించారు. చెల్పూర్ గ్రామంలో సుమారు 2,710 మంది రేషన్ కార్డు లబ్ధిదారులు ఉన్నారని, అర్హులైన ప్రతి ఒక్కరూ బీమా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. నమోదు అనంతరం వచ్చే రసీదులను భద్రపరుచుకోవాలని కోరారు.

**రైతుల భూ సమస్యలకు పరిష్కారం– త్వరలో పట్టాలు**

నియోజకవర్గంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. త్వరలో కలెక్టర్ సమక్షంలో అర్హులైన రైతులకు పట్టాలు అందజేస్తామని వెల్లడించారు. గోరుకొత్తపల్లి మండల పరిధిలోని సాదాబైనామా భూములకు సైతం పట్టాలు మంజూరు చేయాలని రెవెన్యూ అధికారులను కోరినట్లు చెప్పారు. పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, గతంలో ఇళ్ల బిల్లులు అందక గుడిసెల్లో నివసిస్తున్న అర్హులకు ఇళ్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. రేషన్ కార్డుల్లో అర్హులైన కుటుంబ సభ్యుల పేర్ల నమోదు, పేదలకు సన్నబియ్యం పంపిణీ, కొత్త పెన్షన్ల మంజూరు, పెండింగ్ పెన్షన్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

**వైద్య, విద్యారంగాల బలోపేతానికి చర్యలు**

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్యశ్రీ పరిమితిని ప్రభుత్వం రూ.10 లక్షలకు పెంచిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సీటీ స్కాన్లు, వెంటిలేటర్లు, ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు వైద్య సిబ్బంది నియామకాల ద్వారా వైద్య సేవలను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, గ్రామ పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. చెల్పూర్ హైస్కూల్‌ను తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.

**నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యం**

భూపాలపల్లి నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. గణపురం చెరువు నుంచి నీటి సరఫరా, సిమెంట్ లైనింగ్ పనులు, రహదారుల విస్తరణ, బైపాస్ రోడ్డు నిర్మాణం వంటి పనులను వేగవంతం చేస్తున్నట్లు చెప్పారు. పాండవులగుట్ట, కోటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయాల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.

**ప్రతి అర్హ కుటుంబం నమోదు చేసుకోవాలి: కలెక్టర్**

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ముఖ్యమంత్రి సిద్దిపేటలో ఈ పథకాన్ని ప్రారంభించగా, శుక్రవారం జిల్లాలో ప్రారంభ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో వెబ్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ చేపడుతున్నట్లు వివరించారు. కుటుంబ సభ్యుల సూచన మేరకు బీమా పొందే వ్యక్తిని, నామినీని ఎంపిక చేసి వివరాలు నమోదు చేస్తారని తెలిపారు. వివరాలను పూర్తిస్థాయిలో పరిశీలించి సబ్‌మిట్ చేసిన అనంతరం సంబంధిత వ్యక్తి మొబైల్ నంబర్‌కు రసీదు రూపంలో సందేశం అందుతుందని చెప్పారు. ప్రత్యేక రిజిస్టర్‌లో ట్రాన్సాక్షన్ ఐడీ, రేషన్ కార్డు నంబర్ తదితర వివరాలు నమోదు చేసి సంబంధిత వ్యక్తుల సంతకాలు తీసుకుంటారని వివరించారు. నమోదు ప్రక్రియ పర్యవేక్షణకు డేటా ఎంట్రీ ఆపరేటర్లు, కంప్యూటర్ వ్యవస్థలను సిద్ధం చేశామని, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్ల పర్యవేక్షణలో కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఏవైనా సందేహాలు ఉంటే గ్రామస్థాయిలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్ లేదా పంచాయతీ కార్యదర్శిని సంప్రదించాలని సూచించారు. భవిష్యత్తులో మొబైల్ యాప్ ద్వారా కూడా సేవలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. అర్హులైన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కుమారస్వామి, సీపీఓ కిష్టయ్య, ఆర్డీఓ హరికృష్ణ, తహసీల్దార్ రాజేశ్వరరావు, ఎంపీడీఓ భాస్కర్, గ్రామ సర్పంచ్ కావటి రజిత రవి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి నాటికల పోటీలకు ఎంపికైన అమీనాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థులు




**చెన్నారావుపేట, నవంబర్ 20 ( జనం సాక్షి):** పాపులేషన్ ఎడ్యుకేషన్ సెల్ లో భాగంగా చెన్నారావుపేట మండల స్థాయిలో ఎంఆర్సి కార్యాలయంలో నిర్వహించిన రోల్ ప్లే ఆన్ జెండర్ ఈక్వాలిటి అనే అంశం పై విద్యార్థులకు నాటికల పోటీలను నిర్వహించారు. ఈ నాటికలో అమీనాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థులు వర్షిత, హరిణి, స్వేచ్ఛ, సౌమ్య, హర్షిత్, గోవర్ధన్ లు పాల్గొని నాటికలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి నాటిక పోటీలకు ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారిని పాపమ్మ తెలిపారు. నేడు శనివారం వరంగల్ లో జరిగే జిల్లా స్థాయి నాటిక పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారిని పాపమ్మతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ చిట్ట జ్యోతి ఈ సందర్భంగా శుక్రవారం అభినందించారు.ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేత అనుపమ,ఎస్కార్ట్ ఉపాధ్యాయులు సిలువేరు మహేందర్, పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి అండగా ఉంటా: ఎమ్మెల్యే మురళి నాయక్

**ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవం పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ బానోత్ సునీత వెంకన్నవైస్ చైర్మన్**

**అల్లం రమ నాగేశ్వరరావు**



**కేసముద్రం,నవంబర్ 20 (జనం సాక్షి):** ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్యే మురళి నాయక్ అన్నారు.శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని పూలే సెంటర్లో ప్రెస్ క్లబ్ ను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవం కేసముద్రం ప్రాంత జర్నలిస్టుల చిరకాల ఆకాంక్షకు ప్రతిరూపంగా నిలిచిందని,ఐక్యతతో విలేకరులు ఒకే వేదికపైకి వచ్చి సమష్టి కృషితో ప్రెస్ క్లబ్‌ను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు.ప్రెస్ క్లబ్ ను ఐక్యతతో ముందుకు తీసుకెళ్తూ అహర్నిశలు జర్నలిస్టుల సంక్షేమానికి తోడ్పడతానని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొత్తపల్లి రాములు అన్నారు.డీపీఆర్ఓ రాజేంద్రప్రసాద్,వ్యవసాయ మండల అధికారి వెంకన్న,స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్,మున్సిపాలిటీ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న,వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వరరావు,పీసీసీ సభ్యులు దర్ర నాయక్,కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి అంబటి మహేందర్,నీలం దుర్గేష్,రావుల శ్రీనాథ్ రెడ్డి, కౌన్సిలర్లు సుజాత హరీ నాయక్,వల్లందాస్ ఉమరవి,రావుల వినయ్ రెడ్డి,బానోత్ విజయ బద్య,ఆగే రాము,దూడపాక కృష్ణ,తరాల వీరేష్ యాదవ్,శివారపు శ్రీధర్,గొడిశాల వెంకన్న,కంచ వెంకన్న,కొమ్ము రాహుల్,చొప్పరి శేఖర్,సర్పంచులు ఏర్పుల సునీత కుమారస్వామి,యమున సుమన్ నాయక్,ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు సోమారపు శ్రీరాములు,మంద విక్రమ్, ప్రధాన కార్యదర్శి కందుకూరి రాజేంద్ర చారి,కోశాధికారి మిట్టగడుపుల మహేందర్,సహాయ కార్యదర్శి చలమల్ల బాలకృష్ణ, అధికార ప్రతినిధి వేల్పుల రేవంత్,ప్రచార కార్యదర్శి బోడ ప్రశాంత్, కార్యవర్గ సభ్యులు చలమల్ల కిరణ్,చంద్రగిరి వంశీ,గంధం సతీష్,తాండూరి ఉమేష్,గంధసిరి యాకన్న,బబ్బూరి సతీష్,సోమారపు దినేష్,మారపాక జగన్,కాసు సతీష్ పాల్గొన్నారు.

# కోమట్లగూడెంలో రూ. 5 లక్షల ఎస్సిపి నిధులతో సి.సి రోడ్డు పనులు ప్రారంభం



**గంగారం, నవంబర్ 20 (జనం సాక్షి)** గంగారం మండలం కోమట్లగూడెం గ్రామంలోఎస్సిపి గ్రాంట్ నిధులు రూ. 5 లక్షలతో చేపట్టిన సి.సి రోడ్డు నిర్మాణ పనులను గురువారం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు ప్రారంభించారు.

**ఎస్సిపి గ్రాంట్ అంటే ఏంటి?**

ఎస్సిపి అంటే షెడ్యూల్డ్ కులాల ప్రత్యేక ప్రణాళిక షెడ్యూల్డ్ కులాల ప్రజలు నివసించే గ్రామాల్లో, కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, కమ్యూనిటీ హాల్ వంటి మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించే నిధులు ఇవి. ఈ నిధులు వేరే పనులకు వాడకూడదు, కేవలం ఎస్సీ ప్రజల అభివృద్ధి కోసమే వాడాలి. మంత్రి సీతక్క చొరవతో, జిల్లా మంత్రిగా మన మండల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించడం జరిగింది. దానిలో భాగంగా కోమట్లగూడెం గ్రామానికి రూ. 5 లక్షలు మంజూరు కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... మంత్రి సీతక్క గారి ఆశీస్సులతో గంగారం మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని, కోమట్లగూడెంలో చాలా కాలంగా ఉన్న రోడ్డు సమస్య ఈ సి.సి రోడ్డుతో తీరుతుందని అన్నారు. వర్షాకాలంలో బురదలో నడవాల్సిన బాధ ఇక ఉండదని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ జీవిత బీమాకు విశేష స్పందన

**తొలిరోజే 296 కుటుంబాలు నమోదు**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** భూపాలపల్లి మండలంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి తొలిరోజే విశేష స్పందన లభించింది. గురువారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా పథకం ప్రారంభమైంది. తొలిరోజు మండలంలోని 8 గ్రామ పంచాయతీల్లో మొత్తం 296 కుటుంబాలు నమోదు చేసుకున్నాయి. అత్యధికంగా గొర్లవీడులో 69, వజ్జపల్లెలో 51, కొంపల్లెలో 46, నేరెడ్‌పల్లెలో 43, మొరంచపల్లెలో 32, గొర్లవీడు తండాలో 28, గుడప్‌పల్లెలో 22, కొంపల్లి తండాలో 5 కుటుంబాలు నమోదయ్యాయి. 1వ దశ నమోదు శిబిరాలు ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ఇంకా నమోదు కాని కుటుంబాలు తమ గ్రామంలో ఏర్పాటు చేసిన శిబిరంలో కుటుంబ పెద్ద ద్వారా నమోదు చేసుకోవాలని ఎంపీడీఓ కోరారు.

## జిల్లా పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



### జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ కృష్ణారావు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 20 (జనం సాక్షి )** :హనుమకొండ జిల్లాలో 22 నవంబర్ 2026, ఆదివారం నిర్వహించనున్న సబ్ నేషనల్ ఇమ్యూనైజేషన్ డే (పల్స్ పోలియో) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదేశాలతో పోలియో వ్యాక్సిన్, పోస్టర్లు, బ్యానర్లు, స్టేషనరీ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చేర వేసినట్లు ఆయన పేర్కొన్నారు. పల్స్ పోలియోకార్యక్రమం ప్రాముఖ్యతను వివరిస్తూ, జిల్లాలో 0-5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా క్షేత్ర స్థాయి సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో పోలియోనిర్మూలనే లక్ష్యంగా ఈ నెల 22న హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్గిరి, హనుమకొండ జిల్లాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొంటూ ఆదివారం జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన పోలియో బూత్‌లలో 0-5 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలు వేయడంజరుగుతుందని నవంబర్ 23, 24 తేదీల్లో బూత్‌లకు రాని, పోలియో చుక్కలు వేయించుకోని చిన్నారులను గుర్తించేందుకు ఇంటింటి సర్వే నిర్వహించి, మిగిలిపోయిన చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు హనుమకొండ జిల్లాలో మొత్తం 0-5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులు 84,654 మంది ఉన్నట్లు అంచనా వేయగా, వీరందరికీ పోలియో చుక్కలు అందించేందుకు జిల్లావ్యాప్తంగా 496 పల్స్ పోలియో బూత్‌లు, 12 ట్రాన్సిట్ బూత్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు . ఈ కార్యక్రమాన్ని 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 7 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 1 అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్, 1 పి పి పి యూనిట్ ద్వారా నిర్వహించనున్నారు.

## జాతీయ స్థాయి పోటీలకి కాటారం ట్రైబల్ వెల్ఫేర్



### గురుకులం క్రీడాకారుడు

**కాటారం నవంబర్ 20 (జనం సాక్షి ):**అక్టోబర్ 15 నుండి 17 వరకు రంగారెడ్డి జిల్లా లో జరిగిన రాష్ట్ర స్థాయి ఖో ఖో టోర్నమెంట్‌ల కాటారం ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం విద్యార్థి యాలం నిఖిల్ అత్యంత ప్రతిభ కనబరిచి గుజరత్ లో ఈ నెల 21 నుండి 25 వరకు జరగబోయే జాతీయ స్థాయి పోటీలలో తెలంగాణ జట్టు తరుపున నిఖిల్ పాల్గొనడం జరుగుతుంది. అని పెద్దపెల్లి జిల్లా ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పుల కుమార్ అధ్యక్షులు లక్ష్మయ్య తెలిపారు. ఈ ఎంపిక పట్ల కళాశాల ప్రిన్సిపల్ సోమాజి గారు సీనియర్ వైస్ ప్రిన్సిపల్ మాధవి జూనియర్ వైస్ ప్రిన్సిపల్ వెంకటయ్య డిప్యూటీ వార్డెన్ నీలిమ పి ఈ టి మంతెన శ్రీనివాస్ పిడి మహేందర్ కోచ్ వెంకటేష్ ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

## వధువరులను ఆశీర్వదించిన మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట నవంబర్ 20 (జనం సాక్షి)** నర్సంపేట: నాడెం రమ-కరుణాకర్ దంపతుల ఏకైక కుమారుడు నాడెం భరత్ వివాహం ఈ నెల శనివారం రోజున అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ శుభకార్యానికి ఒకరోజు ముందుగా, శుక్రవార నాడు వరుడి నివాసం నర్సంపేట నెహ్రూ నగర్‌లో మంగళ స్నానం (హల్దీ) వేడుకను కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి సతీమణి, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీమతి పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి . ప్రత్యేక అతిథిగా విచ్చేసి వేడుకకు మరింత శోభను తెచ్చారు. ఈ సందర్భంగా ఆమె నూతన వధూవరులుగా కొత్త జీవితంలోకి అడుగుపెట్టబోతున్న శివ నాగలక్ష్మి - భరత్‌లకు మంగళ స్నానం చేయించి, అక్షింతలు వేసి మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. వివాహానికి ఒకరోజు ముందే వారికి అడ్వాన్స్ శుభాకాంక్షలు తెలియజేసిన స్వప్న సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. "నూతన వధూవరులుగా వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతున్న భరత్, శివ నాగలక్ష్మిలు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో కలకాలం సుఖసంతోషాలతో జీవించాలి. ఇరు కుటుంబాల గౌరవాన్ని నిలబెడుతూ, ఒకరికొకరు తోడునీడగా ఆదర్శ దంపతులుగా నిలవాలి" అని ఆకాంక్షించారు. తమ ఆహ్వానాన్ని మన్నించి వేడుకకు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించిన పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డికి నాడెం రమ - కరుణాకర్ దంపతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని సందడి చేశారు.

## రామయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎర్రబెల్లి

**పాలకుర్తి, నవంబరు 20(జనంసాక్షి)** ప్రముఖ విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ చుక్కా రామయ్య 100 జన్మదినం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో కలిసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సం దర్భంగా దయాకర్‌రావు మాట్లాడుతూ రామయ్య చిన్నప్పటి నుంచే కమ్యూనిస్టు ఉద్యమంలో పని చేసి క్రమశిక్షణతో జీవిస్తున్న రామయ్య సమాజానికి అనేక సేవ కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. దేశంలో ఐఐటిని ఏర్పాటు చేసి అనేక మంది విద్యార్థులు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన చరిత్ర రామయ్యది అని అన్నారు. దేశవ్యాప్తంగా ఐఏఎస్, ఐపీఎస్లను తయారు చేసిన గొప్ప విద్యావేత్త అని అభినవర్ణించారు. రామయ్య సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు.

# బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా వాకథాన్

### కళాజాత ద్వారా బాలల హక్కులపై అవగాహన



**హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 20 (జనం సాక్షి)** :బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకుని జిల్లా మహిళలు పిల్లలు దివ్యాంగులు మరియు వయో వృద్ధుల శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం మిషన్ వాత్సల్య ఆధ్వర్యంలో వాకథాన్ కార్యక్రమం పోలీస్ కమిషనరేట్ నుండి కలెక్టరేట్ వరకు నిర్వహించడం జరిగిందియాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ పోలీస్, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ, డాన్ బాస్కో నవజీవన్, మరియు షేర్ స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో నిర్వహించగా జిల్లా సంక్షేమ అధికారి ఎం విశ్వజ,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ పోలీస్ ఇన్స్పెక్టర్ రమేష్, బాలల న్యాయ మండలి సభ్యురాలు డాక్టర్ గోపికా రాణి, కేయూ పాలక మండలి సభ్యురాలు డాక్టర్ కే అనితా రెడ్డి జెండా ఊపి వాకథాన్ ప్రారంభించారు వాకథాన్ అనంతరం.. కళాజాత బృందం ఆధ్వర్యంలో బాలల హక్కులు, బాల్యవివాహాల నిర్మూలన, మానవ అక్రమ రవాణా నివారణ చర్యలు పై పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ... బాలల హక్కుల ప్రాముఖ్యతపై వివరించారు. నా రోజు నా హక్కులు, నా భవిష్యత్ పేరుతో ఏర్పాటు చేసిన కార్యక్రమం ద్వారా వారి భవిష్యత్ జీవితం నిర్దేశించుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం బెలూన్లను పిల్లలతో కలిసి ఎగురవేసి, సిగ్నేచర్ క్యాంపెయిన్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి ఎం విశ్వజ, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సి హెచ్ అవంతి, సిస్టర్ సహాయ, ఫాదర్ కోషి , కేయూ పాలక మండలి సభ్యురాలు డాక్టర్ కే అనితా రెడ్డి, ఎర్ర శ్రీకాంత్, బత్తుల కరుణ, ఇంచార్జి డిసిపిఓ ఎస్ ప్రవీణ్ కుమార్, జేజేబి మెంబర్ డాక్టర్ గోపికా రాణి, సిడిపివో లు, ఐసీడీఎస్ సూపర్వైజర్, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎం లు ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యను పాఠశాల విద్యలో విలీనం చేసే నిర్ణయాన్ని ప్రభుత్వం పునఃపరిశీలించాలి

### ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి భాషబోయిన సంతోష్



**స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 20 ( జనం సాక్షి ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన ఇంటర్మీడియట్ విద్యను పాఠశాల విద్యలో విలీనం చేసే ప్రతిపాద నను ప్రభుత్వం తక్షణమే పునఃపరిశీలించాలని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి భాషబోయిన సంతోష్ డిమాండ్ చేశారు. ఈ అంశం పై శుక్రవారం స్టేషన్ ఘన్‌పూర్ పట్టణ కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ జనగాం జిల్లా కార్యదర్శి ఎండి యూనస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి భాషబోయిన సంతోష్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యను పాఠశాల విద్యలో విలీనం చేయాలనే ప్రతిపాదన వల్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ విద్యా వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యారంగ నిపుణులు, ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలతో ఎలాంటి చర్చలు జరపకుండా ఇలాం టి కీలక నిర్ణయాలు తీసుకోవడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. ఈ విలీన ప్రతిపాదనపై ప్రభు త్వం ముందుగా పలు కీలక ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్ విద్యను విలీనం చేస్తే ప్రస్తుతం కొనసాగుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల భవిష్యత్తు ఏమిటని అన్నారు.వేలాది మంది ఇంటర్మీడియట్ అధ్యాపకుల ఉద్యోగ భద్రతకు ప్రభుత్వంఎలాంటి హామీ ఇస్తుందని,గ్రామీణ ప్రాంతాల్లోని పేద, బడు గు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఇంటర్మీడియట్ విద్యను ఎలా అందిస్తారని, ఎన్ ఈఈటి, జేఈఈ, ఈఏపీసిఈటి వంటి జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు విద్యార్థులను ఎలా సిద్ధం చేస్తారని ప్రశ్నించారు. పాఠశాలల్లో అవసర మైన మౌలిక సదుపాయాలు, ప్రయోగశాలలు, సబ్జెక్టు నిపుణులైన అధ్యాపకులుఅందుబాటులో ఉన్నారా,ఈ ప్రశ్నలకు ప్రభుత్వం స్పష్టమైన సమా ధానాలు ఇవ్వాలని, ఇంటర్మీడియట్ విద్యా వ్యవ స్థను బలోపేతం చేయాల్సింది పోయి దాని ఉనికికే ప్రశ్నార్థకం చేసే నిర్ణయాలు తీసుకోవద్దని నాయ కులు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే పునఃపరిశీలించాలని,విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, విద్యారంగ నిపుణులు, తల్లిదండ్రుల అభిప్రాయాలను సేకరించిన తర్వాతే తుదినిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పస్తంపుద్ది,సన్నీ, రాజు, కిరణ్, స్వాతి, కీర్తన, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య పోరాటాలతోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం



**తొర్రూరు, నవంబర్ 20 (జనం సాక్షి):** ఐజేయు (టీయూడబ్ల్యూజేహెచ్ --143 ) జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన సీనియర్ జర్నలిస్ట్ తీగల కృష్ణారెడ్డిని శుక్రవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతిభవనంలో జర్నలిస్టులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ సమాజానికి మూల జర్నలిస్టులు అని , ప్రస్తుతం జర్నలిస్టులు అనేక ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. 60 ఏళ్ల పాటు పనిచేసే జర్నలిస్టులకు ప్రభుత్వం భద్రత కల్పించాలని, పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. గడిచిన పదేండ్లలో అనారోగ్యాలతో, వివిధ ప్రమాదాల్లో దాదాపు 500 మంది జర్నలిస్టులు అకాలమరణం పొందారని విచారం వ్యక్తం చేశారు. వారిని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న హెల్త్‌కార్డుల సమస్యను కూడా పరిషరించాలని కోరారు. గత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులతోపాటు జర్నలిస్టులకూ ఆరోగ్య పథకాన్ని అమలు చేసిందని, ప్రస్తుతం అదే విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అనుసరించాలని కోరారు. ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని పునరుద్ధరించినప్పటికీ జర్నలిస్టుల పట్ల జాప్యంచేయడం సరికాదన్నారు. అనారోగ్యాలకు గురవుతున్న జర్నలిస్టులు భరించలేనంత అప్పులు చేసి ప్రైవేట్ దవాఖానల్లో చికిత్స పొందే పరిస్థితి నెలకొన్నదని ఆందోళన వ్యక్తంచేశారు. హెల్త్ కార్డులు అందించి కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందేలా చూడాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులకు రైల్వే పాసులు అందించేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(143) సంఘం నాయకులు సదాశివరావు, నారాయణరాజు, వినోద్ రెడ్డి, సుమన్, రాంబాబు,శ్రీధర్, ఆకుతోట యాకయ్య,ఎర్ర మహేష్,విక్రమ్ కుమార్, రాంబాబు, రమాకాంత్,అమీర్, పూర్ణచందర్ ,రమేష్, శివ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తతే ఆయుధం.. ఆత్మవిశ్వాసమే రక్షణ.. విద్యార్థులకు షీ టీం భరోసా!

## నేరెడలోని రెండు పాఠశాలల్లో 590 మంది విద్యార్థులకు మహిళా, బాలల భద్రతపై అవగాహన



**మహబూబాబాద్, నవంబర్ 20(జనం సాక్షి):** విద్యార్థుల్లో భద్రతపై అవగాహన పెంపొందించి, వారిని సైబర్ నేరాలు, వేధింపులు, మాదకద్రవ్యాల వినియోగం వంటి ప్రమాదాల నుంచి అప్రమత్తం చేయడమే లక్ష్యంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరిష్ ఆదేశాల మేరకు కురవి పోలీస్ స్టేషన్ పరిధిలోని నేరడ గ్రామంలో షీ టీం, ఏహెచ్‌టి యుయూనిట్ ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ మోడల్ స్కూల్, నేరెడలో 540 మంది విద్యార్థులకు, జడ్పీహెచ్ఎస్ హైస్కూల్, నేరెడలో 50 మంది విద్యార్థులకు కలిపి మొత్తం 590 మంది విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్సై సునంద మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు వ్యక్తిగత భద్రతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులకు గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్, పోక్సో చట్టం, మహిళా మరియు బాలల రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత భద్రత వంటి అంశాలతో పాటు డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యం మరియు భవిష్యత్తుపై వాటి దుష్ప్రభావాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాల్సిన ఆవశ్యకతపై ప్రత్యేక అవగాహన కల్పించారు. అపరిచితుల ఫోన్ కాల్స్, అనుమానాస్పద లింకులు, ఆన్‌లైన్ పరిచయాల పట్ల జాగ్రత్తగా ఉండాలని వివరించారు. వేధింపులు ఎదురైతే మౌనం వీడాలి.. ధైర్యంగా ముందుకు రావాలి! తెలిసిన వ్యక్తుల నుంచే కొన్నిసార్లు వేధింపులు ఎదురయ్యే అవకాశం ఉందని, అలాంటి సందర్భాల్లో భయపడకుండా షీ టీంను సంప్రదించాలని, బాధితుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా కల్పించారు. అత్యవసర పోలీస్ సహాయం కోసం 112, సైబర్ నేరాల బాధితులు వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని, షీ టీం వాట్సాప్ ద్వారా 8712656935 నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. విద్యార్థుల భద్రతే లక్ష్యం.. ప్రతి విద్యార్థిలో అవగాహనే మా ప్రయత్నం.. ఆపదలో ఉన్నవారికి షీ టీం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ఈ కార్యక్రమాల్లో తెలంగాణ మోడల్ స్కూల్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు, అధ్యాపక బృందం, జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ సీనియర్ టీచర్ ఎల్. మంజీ, అధ్యాపక సిబ్బంది పాల్గొని కార్యక్రమానికి సహకరించారు. షీ టీం సిబ్బంది రమేష్, సుధారాణి, ప్రియాంక, ఏహెచ్ టి యు సిబ్బంది ఏఎస్ఐ రాజు, అరుణ పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# ఇందిరమ్మ బీమా పథకం నమోదు ప్రారంభించిన సర్పంచ్ గుగులోత్ లక్ష్మి ఉమ్లా నాయక్



**స్టేషన్ ఘన్‌పూర్,నవంబర్ 20 ( జనం సాక్షి ) :** కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతనంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం లో భాగంగా చిల్పూర్ మండలంలో ని ఫతేపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ గుగులోతు లక్ష్మీ ఉమ్లా నాయక్ ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ఒక కుటుంబ నమోదుచేసుకోవా లని అనుకోకుండా కుటుంబ పెద్ద చనిపోతే 5 లక్షల రూపాయల బీమా కుటుంబ సభ్యులకు అందుతుందని ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలంద రూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.గ్రామ ప్రజల సహకారంతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య నాయకత్వంలో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.గ్రామానికి అధికనిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు. పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమపథకాల ఫలాలు అందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. దివ్యాంగులకు, వితంతువు లకు, ఒంటరి మహిళలకు ,గీత కార్మికులకు, చేనేత కార్మికులకు ప్రభుత్వం నూతనంగా పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 4.63 లక్షల కొత్త చేయూత పెన్షన్లు మంజూరుచేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీల అమలుతోపాటు పేదలు, మహిళలు ,రైతుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి కుటుంబాని కి ఉచితంగా ప్రమాద బీమా చేయించడం జరుగు తుందన్నారు.ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి భూక్య రాజేందర్, ఉప సర్పంచ్ రంగమ్మ, వార్డు సభ్యులు బాలరాజు, మౌనిక, లక్ష్మీ, శాంతమ్మ, లలిత, మహేందర్, సుచిత్ర, వెంకటేష్, నరసింహ, కారోభార్ రతన్ సింగ్, లబ్ధి దారులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# నూతన గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## అశోక్ రెడ్డి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఒద్దుల విజయ -- అశోక్ రెడ్డి దంపతుల నూతన గృహ ప్రవేశ వేడుక శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహాన్ని సందర్శించారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానం మేరకు కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే గండ్రకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన గృహ ప్రవేశం చేసుకున్న విజయ -- అశోక్ రెడ్డి దంపతులకు ఎమ్మెల్యే శు భాకాంక్షలు తెలియజేసి, నూతన గృహంలో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కొద్దిసేపు ఆప్యాయంగా ముచ్చటించి, గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. రాజకీయ, సామాజిక రంగాలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు, గ్రామ ప్రముఖుల సమక్షంలో వేడుక సందడిగా సాగింది. తమ ఆహ్వానాన్ని మన్నించి నూతన గృహ ప్రవేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు అశోక్ రెడ్డి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, పట్టణ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్ కురిమిల్ల శ్రీనివాస్, నాయకులు దబ్బెట అనీల్, తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ (టీఎస్‌జేయూ) రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తడుక సుధాకర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎడ్ల సంతోష్, దొమ్మటి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు గట్టు రవీందర్, జర్నలిస్టులు అడ్డగట్ల శ్రీనివాస్, ఇమ్రాన్, సర్పంచులు తిరుపతి రెడ్డి, భగవాన్, రజిత శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ జీవిత భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**పాలకుర్తి, నవంబరు 20(జనంసాక్షి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని రేషన్ కార్డు కలిగిన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో పర్కల వేదవతి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో భీమా పథకాన్ని ఎంపీడీవో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 నుంచి 59 సంవత్సరాలు కలిగిన రేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్దిదారుడు భీమా సదుపాయాన్ని వినియోగిం చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో మల్లికార్జున్, సర్పంచు కమ్మగాని విజయ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యుడు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్. రవీందర్. తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ఢీకొని మహిళకు తీవ్ర గాయం

## హుటాహుటిన స్పందించిన 108 సిబ్బంది

## ప్రమాద స్థలంలోనే ప్రథమ చికిత్స అందించి ఆసుపత్రికి తరలింపు

## పైలట్ వైనాల నాగరాజు, ఈఎంటి ప్రవీణ్ కుమార్ చురుకైన సేవలకు స్థానికుల ప్రశంసలు



నెక్కొండ, నవంబర్ 20 (జనం సాక్షి): నెక్కొండ మండల కేంద్రంలోని పెద్దకోర్పోల్ ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో బిర్రు స్వప్న అనే మహిళ తీవ్రంగా గాయపడింది. ఈ ప్రమాదంలో మహిళ చేతిపై నుంచి ట్రాక్టర్ టైరు వెళ్లడంతో చేతికి తీవ్ర గాయమైంది. వెంటనే స్పందించిన స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించడంతో, హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది పైలట్ వైనాల నాగరాజు, ఈఎంటి ప్రవీణ్ కుమార్ బాధితురాలికి ప్రమాద స్థలంలోనే ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం బాధితురాలిని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే స్పందించి, సమయస్ఫూర్తితో ప్రథమ చికిత్స అందించి బాధితురాలిని ఆసుపత్రికి చేర్చిన 108 సిబ్బంది పైలట్ వైనాల నాగరాజు, ఈఎంటి ప్రవీణ్ కుమార్ సేవలను స్థానికులు అభినందించారు.

# వినియోదారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదిక



**పాలకుర్తి, నవంబరు 20 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ప్రాంగణంలో శుక్రవారం పాలకుర్తి, కొడకండ్ల సబ్ డివిజన్ పరిధిలోని గ్రామాల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీజీఆర్ఎఫ్ వైర్మన్ డాక్టర్ కే. మాధవరావు, ఫైనాన్స్ సభ్యుడు ఎస్. సత్యనారాయణ, ఇండిపెండెంట్ సభ్యుడు ఎం. రామారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన విద్యుత్ వినియోగదారుల తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, విద్యుత్ బిల్లుల్లో వెలువెత్తుతున్న సమస్యలు, మీటర్ల పనితీరు, కొత్త విద్యుత్ సర్వీస్ కనెక్షన్లు, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇతర విద్యుత్ సేవలకు సంబందించిన సమస్యలపై వినతులను సమర్పించారు. వినియోగదారులు ఎదుర్కోంటున్న ఇబ్బందులను అడిగి తెలుసు కున్నారు. జిల్లా స్థాయి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ వినియోగదారులకు విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా పని చేయాలని సూచించారు. సమస్యలను వాయిదా వేయకుండా సత్వరమే పరిష్కార మార్గం చూపాలని సూచించారు. గత ఏడాది విద్యుత్ ఘాతంతో మృతి చెందిన మండలంలోని శాతాపురం గ్రామానికి చెందిన రాగిరి అనిత మృతి చెందగా ఆమె భర్త సమ్మయ్యకు రూ. 8 లక్షల చెక్కులను అందచేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ సంపత్ రెడ్డి. డీఈ సారయ్య, ఏడీఈ శ్రీధర్ రావు. ఏఈలు రణధీర్, కొండయ్య, సబ్ ఇంజనీర్లు రామకృష్ణ. రాకేష్, రాంబాబు, సీనియర్ లైన్‌ఇన్స్పెక్టర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐలుగా పదోన్నతి పొందిన అధికారులకు వరంగల్ సీపీ శుభాకాంక్షలు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 20 (జనం సాక్షి) :**అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లుగా విధులు నిర్వహిస్తూ, సబ్-ఇన్స్పెక్టర్లుగా పదోన్నతి పొందిన అధికారులు శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పదోన్నతి పొందిన వారిలో టి.కమల, ఎం.రాజేందర్, ఏ.సగాయమ్మ, వై.కాసులు, కె.పద్మ, ఎన్.లక్ష్మి, కె.సంతోష, సి. హెచ్.పద్మ ఉన్నారు. ఈ సందర్భంగా సీపీ నూతనంగా పదోన్నతి పొందిన ఎస్ఐలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, విధి నిర్వహణలో అంకిత

## బుగులోని శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర ఏర్పాట్లను నిర్వహించాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**రేగొండ,నవంబర్20( జనం సాక్షి):** భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండలంలో ప్రసిద్ధి చెందిన బుగులోని శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర ఈ నెల 23 నుంచి 29వ తేదీ వరకు జరగనున్న తరుణంలో జాతర ఉత్సవాల ఏర్పాట్లను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుక్రవారం అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, రహదారులు, భద్రత, వాహనాల పార్కింగ్ వంటి ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆలయ అభివృద్ధి పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని, అధికారులతో పాటు ఆలయ కమిటీ సమన్వయంతో జాతర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. భక్తుల సౌకర్యమే ప్రధాన లక్ష్యంగా జాతర ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, ఎస్పీ సంకీర్త్,విద్యుత్ శాఖ ఎస్ ఈ సదానందం, డి ఈ పాపిరెడ్డి,జిల్లా అటవీశాఖ అధికారి అప్పలకొండ,అటవీ రేంజ్ అధికారి చంద్రమౌళి,డీఎస్పీ సంపత్ రావు,ఎమ్మార్వో శ్వేతా రావు,ఎంపీడీఓ వేంకటేశ్వర రావు, ఎన్ ఎస్ ఆర్ సంపత్ రావు,జాతర చైర్మన్ గంగుల రమణ రెడ్డి,సర్పంచ్ చల్లగురుగుల సుదర్శన్,నిమ్మల విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జిపి కార్మికుడు మృతి.. గుర్తింపు లేని బ్రతుకులు



బచ్చన్నపేట **నవంబర్20** ( జనం సాక్షి): మండలంలోని కట్కూర్ గ్రామ పంచాయతీలో ( గుర్తింపులేని ఉద్యోగం )మల్టీ పర్పస్ వర్కర్ గా పని చేస్తున్న తుడుం యాదయ్య ఆనారోగ్యంతో మృతి చెందడం పట్ల గ్రామ సర్పంచ్ బల్ల రవీంద్రనాథ్ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. గ్రామంలో 25 ఏళ్లుగా ప్రజలకు సపాయిగా సేవలు అందించారని గుర్తు చేశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అదే విధంగా యాదయ్య మృతి పట్ల తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం నాయకులు కొమురెల్లి శ్రీనివాస్, గొల్లపల్లి బాబుగౌడ్, ముక్క నాగయ్య, శ్రీనివాస్లు, గ్రామ ఉప సర్పంచ్ దూలిమ్మట్ట పర్శయ్యగౌడ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, కారోబార్లు ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

## క్రీడలతో యువతకు ఉజ్వల భవిష్యత్తు

### ఖేలో ఇండియా యూత్ గేమ్స్ లోగో, మస్కట్ పోస్టర్ల ఆవిష్కరణ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలను పెంపొందిస్తాయని, జాతీయస్థాయిలో ప్రతిభ చాటాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పిలుపునిచ్చారు. డిసెంబర్ 11 నుంచి 22 వరకు రాష్ట్రంలో జరగనున్న 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2026 అధికారిక లోగో, మస్కట్ 'నీలమణి' పోస్టర్లను శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో డీవైఎస్ఓ చిర్ర రఘుతో కలిసి ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జాతీయస్థాయి క్రీడా పోటీలకు తెలంగాణ వేదిక కావడం గర్వకారణమన్నారు. యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి జాతీయస్థాయిలో ప్రోత్సహించేందుకు ఖేలో ఇండియా గేమ్స్ ఎంతగానో దోహదపడతాయన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైనా ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని, క్రీడల ద్వారా భూపాలపల్లి జిల్లాకు జాతీయస్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## బుగులోని వెంకటేశ్వర స్వామి జాతరకు పటిష్ట భద్రత

### జాతర ప్రాంగణాన్ని పరిశీలించిన ఎస్పీ సంకీర్త్



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** ఈ నెల 23, 24, 25 తేదీలలో రేగొండ మండలం తిరుమలగిరి శివారులో జరగనున్న శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతరకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. గురువారం జాతర ప్రాంగణాన్ని సందర్శించిన ఎస్పీ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. భక్తుల రద్దీ, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, బందోబస్తు తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం కొండపై ఉన్న శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామివారిని ఎస్పీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాకు ప్రత్యేక అధికారులు- కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** జిల్లాలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేసి, అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా రక్షణ అందించేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పథకం అమలును సమన్వయం చేసేందుకు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)ను జిల్లా స్థాయి నోడల్ అధికారిగా నియమించారు. మంథని నియోజకవర్గానికి సబ్ కలెక్టర్ సౌరభ్ శర్మ, భూపాలపల్లి నియోజకవర్గానికి ఆర్డీఓ పి. హరికృష్ణను నియోజకవర్గ నోడల్ అధికారులుగా నియమించారు. మండలాలు, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో పథకం అమలును పర్యవేక్షించేందుకు మండల, మున్సిపల్ సమన్వయ అధికారులను, గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల వారీగా నమోదు ప్రక్రియను పర్యవేక్షించేందుకు కోఆర్డినేటింగ్ అధికారులను నియమించారు. వీరు ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్, పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులతో సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డులో ప్రత్యేక నమోదు శిబిరాలు నిర్వహించి అర్హులైన కుటుంబాలందరినీ నమోదు చేయనున్నారు. ప్రతి శిబిరానికి క్యాంప్ ఇన్‌ఛార్జి, ప్రతి ఐదు శిబిరాలకు ఒక పర్యవేక్షక అధికారిని నియమించి, ప్రతి క్యాంపులో డేటా ఎంట్రీ ఆపరేటర్, హెల్ప్‌డెస్క్ ఇన్‌ఛార్జి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కంప్యూటర్లు, ఇంటర్నెట్, విద్యుత్, తాగునీరు, కూర్చునే సదుపాయాలు కల్పించాలని, ప్రజలకు ముందస్తు అవగాహన కల్పించాలని సూచించారు. దరఖాస్తుల్లో బీమా పొందే వ్యక్తి వివరాలు, ఆధార్, నామినీ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అసంపూర్తి దరఖాస్తులు, పెండింగ్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. శిబిరాల్లో నమోదు, ధృవీకరణ, పెండింగ్, ఫిర్యాదులపై రోజువారీ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో ఒక్క అర్హమైన కుటుంబం కూడా పథకానికి దూరం కాకుండా 100 శాతం నమోదు లక్ష్యంతో పనిచేయాలని, విధుల్లో నిర్లక్ష్యం, జాప్యం జరిగితే తీవ్రంగా పరిగణించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

## విద్యార్థుల సంక్షేమం, విద్యా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### మేడారం, ఊరట్టం ఆశ్రమ పాఠశాలల్లో పీఓ ఆకస్మిక తనిఖీ, విద్యార్థుల బ్యాంకు ఖాతాలు, ఆధార్ నమోదు ప్రక్రియ పరిశీలన ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో



**ఏటూరునాగారం, నవంబర్ 20(జనంసాక్షి).** గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో అధికారులకు సూచించారు. శుక్రవారం తాడ్వాయి మండలంలోని మేడారం బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల, ఊరట్టం ఆశ్రమ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, విద్యా కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా హాస్టల్ మానిటరింగ్ ఈ-హెచ్ఎంఎస్ పోర్టల్‌లో విద్యార్థుల బ్యాంకు ఖాతాల ప్రారంభం, వివరాల నమోదు, అప్‌డేషన్ ప్రక్రియను భౌతికంగా పరిశీలించారు. అలాగే గిరిజన సంక్షేమ విద్యాసంస్థల్లోని విద్యార్థులందరి ఆధార్ నమోదు వివరాలను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అనంతరం ఊరట్టం ఆశ్రమ పాఠశాలలో నిర్వహిస్తున్న మైండ్‌స్పార్క్ కంప్యూటర్ తరగతులను పీఓ పరిశీలించారు. విద్యార్థులు కంప్యూటర్ ఆధారిత అభ్యాస కార్యక్రమాలను ఏ విధంగా వినియోగించుకుంటున్నారో తెలుసుకున్నారు. విద్యార్థుల చదవడం, రాయడం నైపుణ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించి, వారి అభ్యాస స్థాయికి అనుగుణంగా మరింత మెరుగైన బోధన అందించాలని సూచించారు. విద్యార్థుల విద్యా పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, బ్యాంకు ఖాతాలు, ఆధార్ నమోదు వంటి కీలక వివరాల్లో ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని పీఓ స్పష్టం చేశారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యా ప్రమాణాలతో పాటు డిజిటల్ అభ్యాసం, ప్రాథమిక భాషా నైపుణ్యాల పెంపునకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత ఉపాధ్యాయులు, సిబ్బందికి సూచించారు.

## పుస్తక పఠనంతోనే విజ్ఞానం.. వ్యక్తిత్వ వికాసం: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### విద్యార్థులు గ్రంథాలయాలను సందర్శించి పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి



**వరంగల్ ప్రతినిధి, నవంబర్ 20(జనంసాక్షి):** పుస్తకాలు మనకు మంచి స్నేహితులని, పుస్తక పఠనం ద్వారా అపారమైన జ్ఞానాన్ని పొందడంతో పాటు వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ, వరంగల్ మరియు జిల్లా కేంద్ర గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశం, బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్ అధ్యక్షత వహించగా, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, నిర్వాహకులను అభినందించారు. విద్యార్థినులకు పుస్తకమే ఒక మంచి స్నేహితులు అవ్వాలి... పుస్తకాలకులు చదవటం వలన విద్యార్థులు మేధాశక్తి పెంపొందుతుందని, గ్రంథాలయాల పాఠకుల సంఖ్య పెరిగేలా విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన పెంచాలన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని సూచించారు. పుస్తకాలు చదవడం వల్ల జ్ఞానం పెరుగుతుందని, మంచి ఆలోచనా విధానం అలవడుతుందని తెలిపారు. విద్యార్థులు గ్రంథాలయాలను సందర్శించి అక్కడ అందుబాటులో ఉన్న పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి, జిల్లా పౌర సంబంధాల అధికారి ప్రేమలత, ఎంఈఓ వెంకటేశ్వరరావు, వ్యాఖ్యాత, ఉపాధ్యాయులు తయ్యాల శ్రీధరాచార్యులు, గ్రంథపాలకులు అమీనా, చిన్నబాబు, రామచంద్రం, ప్రత్యూష, అశోక్, లక్ష్మీనారాయణ, రాంబాబు, రాజమౌళి, సిబ్బంది అరుణ, లలిత, రజిత, లక్ష్మి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గూడూరు సమగ్రాభివృద్ధికి నిధులు మంజూరి చేయాలి



**సీఎంను కోరిన గూడూరు సర్పంచ్ స్వరూప**

**పాలకుర్తి, నవంబరు 20(జనంసాక్షి)** చారిత్రక నేపద్యం కలిగిన గూడూరు గ్రామ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరి చేయాలని ఆ గ్రామ సర్పంచ్ మాచెర్ల స్వరూప- పుల్లయ్య కోరారు. శుక్రవారం విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ చుక్కా రామయ్య 100 వ జన్మదిన వేడుకలు హైదరాబాద్లో జరుగగా, దానికి హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి గూడూరు సర్పంచు వినతి పత్రం అందచేశారు. కాకతీయుల కాలం నాటి క్రీ.శ. 1124 నాటి శిలాశాసనం గ్రామంలో ఉందని, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలన్నారు. విద్యావేత్త చుక్కా రామయ్య 100 జన్మదినం సందర్భంగా ఆయన పేరుతో గూడూరులో రాష్ట్ర స్థాయి విద్యా సంస్థను నెలకోల్పాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో పశువుల ఆస్పత్రి, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నెలకోల్పాలని స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.

# జిల్లా పోలీస్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం

## సి సి టి ఎన్ ఎస్ 2.0 సహా ఆధునిక సాంకేతిక విధానాలు, నూతన చట్టాలు,ఆన్‌లైన్ పోర్టళ్ల వినియోగంపై టెక్ టీమ్ సిబ్బందికి అవగాహన



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 20(జనంసాక్షి ):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు చెందిన టెక్ టీమ్ అధికారులకి, పోలీస్ సిబ్బందికి ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడం, కేసుల నమోదు, దర్యాప్తు, రికార్డుల నిర్వహణలో నూతన విధానాలు,ఆన్‌లైన్ వ్యవస్థల పనితీరుపై అధికారులకు అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా సిసి టి ఎన్ ఎస్ 2.0 ఆధునిక వ్యవస్థలో అందుబాటులో ఉన్న నూతన సాంకేతిక సదుపాయాలు,వాటి వినియోగంపై వివరించారు. సి సి టి ఎన్ ఎస్‌లో కేసుల నమోదు,డేటా ఎంట్రీ, వివరాల అప్‌లోడ్,రికార్డుల నిర్వహణలపై అవగాహన కల్పించారు. పోలీస్ శాఖలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని,విధి నిర్వహణలో మరింత నైపుణ్యం సాధించడంతో పాటు ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన పోలీస్ సేవలు అందించడమే ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. సి సి టి ఎన్ ఎస్ 2.0 తో పాటు మిషన్ వాత్సల్య, పోష్ యాక్ట్ , పి ఏం - రహత్ , ఈ - డీ ఏ ఆర్ తదితర అంశాలకు సంబంధించి వాటి విధివిధానాలు,అమలు తీరు,ఆన్‌లైన్ పోర్టళ్ల వినియోగం,సమాచార నమోదు,నిర్వహణ వంటి అంశాలపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో డీ సి ఆర్ బీ ఇన్‌స్పెక్టర్ సంపత్,ఎస్ఐ లావణ్యతో పాటు డీ సి ఆర్ బీ సిబ్బంది,ఐటీ సెల్ సిబ్బంది వివిధ అంశాలపై అధికారులకు అవగాహన కల్పిస్తూ శిక్షణ అందించారు.

# విద్యార్థుల హాజరుపై ప్రత్యేక దృష్టి ఇంటింటికీ వెళ్లిన అధ్యాపకులు

## గైర్హాజరు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన.. క్రమం తప్పకుండా కళాశాలకు రావాలని సూచన



**దిలావర్‌పూర్, నవంబర్ 20 (జనం సాక్షి):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడంతోపాటు విద్యార్థులు చదువుపై దృష్టి సారించేలా కళాశాల అధ్యాపకులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా మండలంలోని రాంపూర్, టెంబుర్ని, చిట్యాల్, బన్సపల్లి, సముందర్‌పల్లి, కాండ్లీ గ్రామాల్లో పర్యటించి కళాశాలకు గైర్హాజరవుతున్న విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడారు. విద్యార్థుల గైర్హాజరుకు గల కారణాలను తెలుసుకుని, వారిని క్రమం తప్పకుండా కళాశాలకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఆయా గ్రామాల సర్పంచులను సైతం కలిసి గైర్హాజరు విద్యార్థుల వివరాలను అందజేస్తూ, విద్యార్థుల హాజరు పెంపునకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ నవంబర్, డిసెంబర్, జనవరి నెలలు ఇంటర్మీడియట్ విద్యార్థులకు అత్యంత కీలకమైనవని పేర్కొన్నారు. పరీక్షలకు సమయం సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రతిరోజూ కళాశాలకు హాజరై, చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్. నర్సయ్య, డాక్టర్ బి. మధు, శ్రీనివాస్, సాయన్న పాల్గొన్నారు.

# ప్రేమించిన యువతికి న్యాయం చేయాలి

## అనితకు మాల మహానాడు నాయకుల మద్దతు



**దండేపల్లి, నవంబర్ 20 (జనంసాక్షి ):** మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామంలో ప్రియుడు గౌతమ్ ఇంటి ఎదుట గత రెండు రోజులుగా దీక్ష చేస్తున్న అనితకు మాల మహానాడు మండల నాయకులు మద్దతు తెలిపారు. వివరాల్లోకి వెళితే.. గౌతమ్ అనే యువకుడు అనితను గత మూడు సంవత్సరాలుగా ప్రేమిస్తూ, పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఇప్పుడు వివాహానికి నిరాకరిస్తున్నాడని అనిత ఆరోపిస్తోంది. తమ కుటుంబ సభ్యులు ఒప్పుకోవడం లేదని, కులం అడ్డొస్తోందని చెబుతూ పెళ్లికి నిరాకరించడంతో తనకు న్యాయం చేయాలని ప్రియుడి ఇంటి ఎదుట దీక్ష చేపట్టింది. ఈ నేపథ్యంలో మాల మహానాడు మండల నాయకులు అనితకు మద్దతుగా నిలిచి, ఇరు కుటుంబాల సభ్యులు చర్చించుకుని వివాహానికి అంగీకరించాలని కోరారు. లేనిపక్షంలో రెండు రోజుల తర్వాత జిల్లా వ్యాప్తంగా ఉన్న దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు మా దయాకర్, మండల ఉపాధ్యక్షుడు రాపల్లి వసంతయ్య, ఎస్సీ సంక్షేమ సంఘం నాయకులు కొండ నరేష్, మంత్రి శ్రీనివాస్, బొల్లం రవీందర్, మంత్రి కమలాకర్, ధార నరసయ్య, వేముల నరసయ్య, నీరటి అఖిల్, మేక మున్ని, కురుమట్ల పవన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు చేయూత పెన్షన్ల పత్రాల పంపిణీ

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: సర్పంచ్ ముడిమడుగుల సురేష్



**తాండూర్, నవంబర్ 20(జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న చేయూత పెన్షన్ల మంజూరు పత్రాలను తాండూరు మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకట్ స్వామి ఆదేశాల మేరకు,తాండూర్ గ్రామ సర్పంచ్ ముడిమడుగుల సురేష్ ఆధ్వర్యంలో ఈ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ ముడిమడుగుల సురేష్ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, ప్రజా సేవే ధ్యేయంగా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ డాక్టర్ సత్యం, మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈసా, పంచాయతీ కార్యదర్శి దొండ దివాకర్, వార్డు సభ్యులు సింగరావు శ్రీధర్, పులగం శ్రీకాంత్, పెట్టం విష్ణు కళ్యాణ్, ఉప్పుట్ల దుర్గాచరణ్, పెద్దబోయిన లలిత, మహేష్, కాంగ్రెస్ నాయకులు సర్వర్ బైగ్, పెద్దబోయిన రాజేశం, నవీన్ గౌడ్ తదితరులతో పాటు పెన్షన్ లబ్ధిదారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నీలాయపల్లి గ్రామపంచాయతీలో

## అంగరంగ వైభవంగా ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ప్రారంభం



**సర్పంచ్ పోలవేని తిరుపతి**

**తాండూర్, నవంబర్ 20(జనం సాక్షి)** నీలాయపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ పోలవేని తిరుపతి ఆధ్వర్యంలో 'ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం' ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని చేయూత పింఛన్ లబ్ధిదారులకు నూతన మంజూరు పత్రాలను నాయకులు పంపిణీ చేశారు. అనంతరం ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం విధివిధానాలు, దాని ద్వారా పేద కుటుంబాలకు కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సాల్వాజి మహేందర్ రావు, మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, ఎంపీడీవో శ్రీనివాస్, తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ పెద్దబోయన శంకర్, మాజీ జడ్పీటీసీ సాలిగామ బానయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క



**రెబ్బెన,నవంబర్20(జనం సాక్షి):** అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ తెలిపారు. శుక్రవారం డీసీసీ కార్యాలయంలో రెబ్బెన మండలం తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన ఏలగల ప్రసాద్‌కు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆమె అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సహాయనిధి అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య సేవలకు దూరం కాకుండా ముఖ్యమంత్రి సహాయనిధి పేద కుటుంబాలకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు కట్కూర్ భీంరావు, మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ షేక్ కాలీం, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కోఆర్డినేటర్ ఏలగల సాయికుమార్, వాకిడి మండల యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జి, మండల అధ్యక్షుడు కృష్ణ, సీనియర్ నాయకులు ఇల్లూరి రాము, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు గ్రామపంచాయతీలో

## వివో భవన నిర్మాణ పనులకు భూమిపూజ



**తాండూర్, నవంబర్ 20(జనం సాక్షి)** స్థానిక గ్రామపంచాయతీ పరిధిలో నూతన వివో - విలేజ్ ఆర్గనైజేషన్ భవన నిర్మాణ పనులను గ్రామపంచాయతీ సర్పంచ్ ముడిమడుగుల సురేష్ శుక్రవారం కొబ్బరికాయ కొట్టి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మహిళా సంఘాల బలోపేతానికి, వారి సమావేశాల నిర్వహణకు ఈ నూతన భవనం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ డాక్టర్ సత్యం, మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, వార్డు సభ్యులు సింగరావు శ్రీధర్, పుల్గం శ్రీకాంత్, దుర్గాచరణ్, లలిత, మహేష్, పెద్దబోయిన రాజేశం, నవీన్ గౌడ్, మున్ను తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కుటుంబ

## జీవిత బీమా పథకంపై కాంగ్రెస్ శ్రేణుల గడపగడప ప్రచారం




**తాండూర్, నవంబర్ 20(జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసానిస్తుందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం తాండూరు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ 12వ వార్డులో కాంగ్రెస్ నాయకులు గడపగడపకు తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం యొక్క ముఖ్య ఉద్దేశాలను, ప్రయోజనాలను వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పెద్దబోయిన శంకర్, ఉపాధ్యక్షులు షేక్ మోమిన్ అలీ, ప్రధాన కార్యదర్శి నవీన్ పటేల్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి దుర్గం మహేందర్, పార్టీ నాయకులు జీధుల వేణు, ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గని మేనేజర్ కు వీడ్కోలు



**బెల్లంపల్లి, నవంబర్ 20, (జనంసాక్షి)** బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హాకు సింగరేణి కార్మికులు శుక్రవారం వారం ఘనంగా వీడ్కోలు పలికారు. పదోన్నతిపై కొత్తగూడెంకు బదిలీపై వెళుతున్న గని మేనేజర్ మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఈసందర్భంగా కార్మికులు కోరారు. గని మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన సంజయ్ కుమార్ సిన్హా గని అభివృద్ధి, ఉత్పత్తి పెంపు కోసం ఎంతగానో కృషి చేశారని, సంస్థకు కార్మికులకు అనుసంధానంగా ఉండి అందరి మన్ననలు పొందిన మేనేజర్ పనితీరును కొనియాడారు. ఈకార్యక్రమంలో ఏజెంట్ సంతోష్ కుమార్, నూతనంగా మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన మహేష్, ఫిట్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్, రవికుమార్, ఏఐటీయూసీ నాయకులు, ఇతర యూనియన్ ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.

## దిలావర్‌పూర్‌లో ఘనంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

### నెల రోజుల పాటు దరఖాస్తుల స్వీకరణ



**దిలావర్‌పూర్, నవంబర్ 20 (జనం సాక్షి):** మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా" పథకాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని అధికారులు తెలిపారు. కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి రమేష్ రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఈ పథకానికి అర్హులని తెలిపారు. పథకం ప్రారంభమైన రోజు నుంచి నెల రోజుల పాటు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుణారాణి, తహశీల్దార్ ఎజాజ్ అహ్మద్, సర్పంచ్ పల్దే అక్షర అనీల్, ఎంపీవో గోవర్ధన్, ఏవో రాజశేఖర్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు. ఇందిరమ్మ బీమా పథకం పై అవగాహన కల్పిస్తున్న జిల్లా రెవెన్యూ అధికారి .

## కార్తీక దీపోత్సవం విజయవంతం చేయండి

### హిందూ ఉత్సవ సమితి పిలుపు



**బెల్లంపల్లి, నవంబర్ 20,(జనంసాక్షి )** ఈ నెల 23న సాయంత్రం 6 గంటలకు బెల్లంపల్లి పట్టణంలోని ఏఎంసీ క్రీడా మైదానంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవం జరుగుతుందని హిందూ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కోడి రమేష్, అధ్యక్షుడు కంటెవాడ నగేష్ తెలిపారు. శుక్రవారం క్రీడా మైదానంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పవిత్ర మాసమైన కార్తీక మాసం సందర్భంగా కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లువారుతెలిపారు. ఈకార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం 6 గంటలకు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తారని వారు తెలిపారు. అతిథులుగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరైవిజయవంతం చేయాలని వారు కోరారు.ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ సభ్యులు సూరం లక్ష్మీనారాయణ, బాల సంతోష్, కట్ల అశోక్, పీక లక్ష్మణ్, కోడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రజియా బేగం మృతి పార్టీకి తీరని లోటు :బాల్క సుమన్



**రామకృష్ణాపూర్, నవంబర్ 20(జనంసాక్షి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ మాజీ కోఆప్షన్ సభ్యురాలు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు రజియా బేగం అనారోగ్యంతో మృతి చెందడంతో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాల్క సుమన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రజియా బేగం నివాసానికి వెళ్లి ఆమె భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకురాలిగా రజియా బేగం అందించిన సేవలు మరువలేనివని, ఆమె ఆకస్మిక మరణం పార్టీకి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సంతాపం తెలిపిన వారిలో పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్ గౌడ్, నాయకులు అనిల్ రావు, రంగరాజు, మంద వేణుగోపాల్, జిలకర మహేష్, చంద్రమౌళి, పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.

## శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయంలో కార్తీకమాసం సందడి



**దండే పెల్లి నవంబర్ 20 (జనంసాక్షి)**మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం, గూడెం గుట్టలో వెలసియున్న శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం యందు తేది:20-11-2026 రోజున కార్తీక శుద్ధ ఏకాదశి సందర్భముగా శ్రీ స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. కార్తీక మాసము పురస్కరించుకొని మంచిర్యాల జిల్లాతో పాటు సుదూర ప్రాంతాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో దర్శనార్థం విచ్చేసినారు. ల648లి మంది దంపతులు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతములు చేసుకున్నారు. మహిళలు ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించుకొని కార్తీక దామోదర దీప దానాలు సమర్పించుకున్నారు. భక్తుల సౌకార్యార్థమై దేవస్థానము నుండి అన్ని ఏర్పాట్లు చేయడము జరిగినది. భక్తుల దర్శనమునకు ఇబ్బంది కలుగకుండా క్యూలైన్స్ ఏర్పాటు, తాగు నీటి వసతి కల్పించనైనది. వాహనములు నియంత్రణతో పాటు లడ్డు, పులిహోర ప్రసాదములు విక్రయించనైనది. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు అన్నదానము కార్యక్రమం నిర్వహించారు .

## నేతాజీ విగ్రహ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం

### కడెం పెద్దూర్ సర్పంచ్ దీకొండ విజయ్ కుమార్



**కడెం: నవంబర్ 20(జనం సాక్షి)** జననీ జన్మభూమిస్టూడెంట్స్ సూసైడ్స్ అండ్ క్రైమ్స్ ఎరాడికేషన్ సొసైటీ ( జెజెఎస్ ) ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోనీ కడెం నారాయణరెడ్డి ప్రాజెక్ట్ జలాశయ సమీపం లో 15 అడుగుల ఎత్తు తో నూతన ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహ నిర్మాణానికి కడెం పెద్దూర్ సర్పంచ్ దీకొండ విజయ్ కుమార్ కడెం గ్రామపంచాయతీ పాలకవర్గం తరపున శుక్రవారం రూ. 1,00000/-ఒక లక్ష రూపాయలు విరాళం అందించారు. అనంతరం అదేవిధంగా మరో లక్ష రూపాయలు విగ్రహ నిర్మాణం చివరివరకు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయ్ మాట్లాడుతూ... నేతాజీ సుభాష్ చంద్రబోస్ సంపూర్ణ స్వరాజ్యమే ఎజెండాగా భారత జాతీయ సైన్యం రూపొందించి బ్రిటీష్ వారితో అసమాన పోరాటం చేసి దేశానికి స్వాతత్ర్యం అందించారని అన్నారు. అదేవిధంగా భావితరాలకు ఆయన దేశభక్తిని ,త్యాగాన్ని చాటాల్సిన అవసరం చాలా ఉందన్నారు.ఈ మహత్తర దేశభక్తి కార్యక్రమంలో తాము పాలుపంచుకోవడం తనఅదృష్టంగా సర్పంచ్ పేర్కొన్నారు. అనంతరం జెజెఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కొమురవెల్లి భూమేశ్ ,జిల్లా అధ్యక్షుడు చీమల భీమేశ్ ,సెక్రెటరీ జనరల్ సిహెచ్ రాజేశ్ కుమార్ చత్రపతి మాట్లాడుతూ... నేతాజీ విగ్రహ నిర్మాణం లో గొప్ప విరాళం ప్రకటించడం వారి దేశభక్తి కి, దాతృత్వానికి నిదర్శనమని వారన్నారు. అనంతరం జె జె ఎస్ సభ్యుల ఆధ్వర్యంలో దాత సర్పంచ్ విజయ్‌ను ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జె జె ఎస్ డిస్ట్రిక్ట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముడికే మల్లేశ్ యాదవ్ ,జిల్లా చీఫ్ అడ్వైజర్ సిహెచ్ లక్ష్మణ్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ బోయిని వెంకటరమణ,సభ్యులు జి.రాజేందర్, అడ్వకేట్ గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## తిర్యాణి ఆకాంక్షిత బ్లాక్ అభివృద్ధికి రూ. 84 లక్షల నిధులు మంజూరు

### నీతి ఆయోగ్ ఎంపవర్డ్ కమిటీ సమావేశంలో పనులకు ఆమోదం లభించిందని వెల్లడించిన అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్






**తిర్యాణి, నవంబర్ 20(జనంసాక్షి ):** జిల్లాలోని ఆకాంక్షిత బ్లాక్‌గా ఎంపికైన తిర్యాణి మండల సమగ్ర అభివృద్ధి కోసం ప్రతిపాదించిన రూ. 84 లక్షల విలువైన పనులకు కేంద్ర ప్రభుత్వ ఎంపవర్డ్ కమిటీ ఆమోదం తెలిపినట్లు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.శుక్రవారం నీతి ఆయోగ్ సీఈఓ అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి ఎంపవర్డ్ కమిటీ సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ సమర్పించిన ప్రతిపాదనలను కమిటీ క్షుణ్ణంగా పరిశీలించి, అన్ని పనులకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ నిధుల మంజూరుకు అంగీకరించిందని తెలిపారు.

**అభివృద్ధి పనుల వివరాలు:** ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం కింద తిర్యాణి బ్లాక్ పరిధిలోని మారుమూల గిరిజన గ్రామాలలో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. మంజూరైన ఈ నిధులతో ప్రధానంగా క్రింది రంగాలలో మౌలిక సదుపాయాలను కల్పించనున్నారు.

**విద్య వైద్యం:** పాఠశాలలు, ఆసుపత్రులలో మెరుగైన వసతుల కల్పన. త్రాగునీరు, విద్యుత్: గిరిజన ఆవాసాలకు నిరంతర విద్యుత్, స్వచ్ఛమైన త్రాగునీటి సరఫరా. రహదారుల అనుసంధానం: మారుమూల గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపరచడం. ఈ నిధులతో పనులను త్వరితగతిన పూర్తి చేసి, స్థానిక ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందుబాటులోకి తెస్తామని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆకాంక్షిత బ్లాక్ ఫెలో డాక్టర్ బాలరాజు రాజారాం మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల స్వీకరణ పకడ్బందీగా చేపట్టాలి: జిల్లా కలెక్టర్ కె.హరిత




**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 20(జనంసాక్షి ):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో భాగంగా దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పంచాయతీ కార్యదర్శులు కౌంటర్ ఇన్చార్జిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో భాగంగా కుటుంబ సభ్యుల నుండి దరఖాస్తులు స్వీకరించి వివరాలను ఆన్ లైన్‌లో ఎలాంటి తప్పులు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని, దరఖాస్తుల స్వీకరణకు కౌంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి ఇంటికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం వర్తించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, భీమా చేసుకునే వ్యక్తి వివరాలు, సంతకం, నామిని వివరాలతో కూడిన దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. కేవలం రేషన్ కార్డు నెంబరు ఉంటే సరిపోతుందని, ప్రతి కౌంటర్ వద్ద రిజిస్టర్లలో వారి వివరాలను నమోదు చేయాలని, ఫోన్‌లో యాప్ ద్వారా నమోదు చేయవచ్చని, నమోదు ప్రక్రియ పూర్తయిన తర్వాత సంబంధిత కుటుంబ సభ్యుల చరవాణికి సందేశం అందుతుందని తెలిపారు. మున్సిపాలిటీలలో, గ్రామపంచాయతీలలో కౌంటర్ల ఏర్పాటు వివరాలను టామ్ టామ్ ద్వారా తెలియపరచాలని, ప్రజా ప్రతినిధులను కార్యక్రమానికి ఆహ్వానించాలని, గోడ ప్రతులు, కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు. ప్రతిరోజు నమోదు చేసిన వివరాల నివేదికను సమర్పించాలని, యాప్ లో నమోదు చేసే సమయంలో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి గురువయ్య, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి లక్ష్మీనారాయణ, జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు తొలి ప్రాధాన్యతతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు

### దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను క్రమపద్ధతిలో నిర్వహించాలి -- ఐటీడీఏ పీఓ మంద మకరందు



**ఉట్నూర్ నవంబర్ 20 (జనం సాక్షి)** ఉట్నూర్ కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కార్యక్రమాన్ని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మంద మకరందు, సబ్ కలెక్టర్ ప్రణయ్,డిడి అశోక్, ఎమ్మార్వో రఘునాథ్ రావు ఎంపీడీవో రాయిస్ ఉల్లా , గ్రామ సర్పంచ్ అనిత జాదవ్ , ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మంద మకరందు మాట్లాడుతూలి, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూర్చే విధంగా రూపొందించబడిందని తెలిపారు. అయితే ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిమితుల దృష్ట్యా తొలుత రేషన్ కార్డులు కలిగిన కుటుంబాల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని వెల్లడించారు. రానున్న ప్రభుత్వ మార్గదర్శకాల ఆధారంగా రేషన్ కార్డులు లేని కుటుంబాలకు కూడా తగిన విధానం ద్వారా ఈ పథకం ప్రయోజనం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**దరఖాస్తుల స్వీకరణ క్రమబద్ధంగా జరగాలి:**

ఉట్నూర్ మేజర్ గ్రామపంచాయతీ కావడంతో అన్ని వార్డుల ప్రజలు ఒకేసారి దరఖాస్తుల కోసం రావడం వల్ల రద్దీ ఏర్పడి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందువల్ల ఎంపీడీవో, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు సమన్వయంతో వార్డుల వారీగా దరఖాస్తుల స్వీకరణకు ముందస్తు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రతి రోజు నిర్దేశించిన వార్డుల ప్రజలు మాత్రమే వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**నామినీ వివరాలపై స్పష్టత ఉండాలి:**

దరఖాస్తులో నామినీలుగా ఎవరిని ఎంపిక చేస్తున్నారో, 18 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారి విషయంలో అపాయింటీగా ఎవరిని నియమిస్తున్నారో, బీమా ప్రయోజనంలో ఎవరికి ఎంత శాతం వాటా కేటాయిస్తున్నారో లబ్ధిదారులకు పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. నమోదు చేసే వివరాలను జాగ్రత్తగా పరిశీలించాలని తెలిపారు.

**మొబైల్ నంబర్, అప్లికేషన్ ఐడీ భద్రపరుచుకోవాలి:**

దరఖాస్తు సమర్పించిన అనంతరం అప్లికేషన్ ఐడీ సంబంధిత లబ్ధిదారుల మొబైల్ నంబర్‌కు సందేశం రూపంలో వస్తుందని, కాబట్టి ప్రతి ఒక్కరూ తమ మొబైల్ నంబర్‌ను సరిగ్గా నమోదు చేయాలని సూచించారు. అప్లికేషన్ ఐడీని భద్రపరుచుకోవాలని, భవిష్యత్తులో ఈ ఐడీ ద్వారా దరఖాస్తు వివరాలను పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.

**దరఖాస్తు వివరాల్లో తప్పులు ఉండకూడదు:**

ఈ పథకం ఆర్థిక, బీమా, బ్యాంకింగ్ అంశాలతో ముడిపడి ఉన్నందున దరఖాస్తులో పేర్కొనే ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. లబ్ధిదారుల పేర్లు, మొబైల్ నంబర్లు, నామినీ వివరాలు, వాటాల శాతం తదితర అంశాల్లో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలని సూచించారు. ప్రస్తుతం దరఖాస్తు ఒకసారి సబ్‌మిట్ చేసిన తర్వాత మార్పులు చేసుకునే అవకాశం లేనందున సబ్‌మిట్ చేయడానికి ముందే ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలని స్పష్టం చేశారు.

**రిసెప్షన్ వద్ద ఫారాలు అందుబాటులో ఉంటాయి:**

దరఖాస్తుదారుల సౌకర్యార్థం కార్యాలయం వెలుపల రిసెప్షన్ వద్ద ఖాళీ దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ముందుగా ఫారాలను పూర్తిగా నింపుకుని, నామినీలు, వారికి కేటాయించే వాటాల శాతం వంటి వివరాలను ఖరారు చేసుకున్న తర్వాతే కంప్యూటర్ వద్దకు రావాలని తెలిపారు. దీనివల్ల దరఖాస్తుల నమోదు ప్రక్రియ ఎలాంటి గందరగోళం లేకుండా సజావుగా పూర్తవుతుందని పేర్కొన్నారు. రేషన్ కార్డులు కలిగిన అర్హులైన కుటుంబాలందరికీ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రయోజనం అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలు కూడా అధికారులకు సహకరించి దరఖాస్తుల నమోదు ప్రక్రియను క్రమపద్ధతిలో పూర్తి చేసుకోవాలని ప్రాజెక్టు అధికారి మంద మకరందు కోరారు. ఈ కార్యక్రమంలో ఈఓ శంకర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభించిన సర్పంచ్ డ్యాగం సుజాత



**దుగ్గొండి, నవంబర్ 20 (జనం సాక్షి):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత పథకాన్ని దుగ్గొండి మండలం మర్రిపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ డ్యాగం సుజాత సుధాకర్ ప్రారంభించారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారం మేరకు శుక్రవారం మర్రిపల్లి గ్రామంలో నూతన ప్రభుత్వ సంక్షేమ పథకమైన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభించిన గ్రామ సర్పంచ్ డ్యాగం సుజాత సుధాకర్ జీవిత బీమా నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్పందన ,ఉప సర్పంచ్ బోయిని రంజిత్,వార్డు సభ్యులు కుక్కముడి కవిత, ఎరుకల పద్మ, గాజు శివాజీ, ఫ్యాక్స్ డైరెక్టర్ పొన్నాల మైపాల్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ గ్రామస్తులు,సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్‌స్టేషన్ కోసం స్థల పరిశీలన జిల్లా ఎస్ఈ కె.దర్శన్ కుమార్



**గూడూరు,నవంబర్20(జనంసాక్షి):** మట్టేవాడ గ్రామంలో విద్యుత్ లోఓల్టేజితో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వారికీ నిరంతరాయంగా విద్యుత్ అందించేందుకు సబ్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించామని జిల్లా ఎస్ఈ ఆపరేషన్ కె. దర్శన్ కుమార్ తెలిపారు. గురువారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మట్టేవాడ గ్రామంలో జిల్లా ఎస్ఈ దర్శన్ కుమార్ ఆధ్వర్యంలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ స్థలాన్ని విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించారు.సబ్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించేందుకు వారి వెంట ఇన్‌చార్జి డీఈ ఎంఆర్‌టీ అండ్ కన్‌స్ట్రక్షన్ జాతోత్ హర్జీ పాల్గొని సబ్‌స్టేషన్ ఏర్పాటుకు సంబంధించిన స్థలాన్ని పరిశీలించారు.వారి వెంట మట్టేవాడ సర్పంచ్ రేగ సుజాత, ఏడీఈ కన్‌స్ట్రక్షన్ ఐలయ్య,గూడూరు ఏఈ కుమారస్వామి,విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రాళ్ల వాగు చెరువు కుడి కాలువ మరమ్మతుల పనుల పరిశీలన



**కాసిపేట నవంబర్ 20 ( జనం సాక్షి )** కాసిపేట మండలం, మల్కేపల్లి గ్రామంలో రాళ్ల వాగు చెరువు కుడి కాలువపై ఉన్న పిచ్చి మొక్కలు, మట్టి తొలగింపు పనులతో పాటు రోడ్డు మరమ్మతు పనులను సర్పంచ్ కోట్నాక రఘుపతి, నీటిపారుదల శాఖ టెక్నికల్ అసిస్టెంట్ దాసరి శంకర్ పరిశీలించారు. కాలువ నిర్వహణ, మరమ్మతు పనులను పరిశీలించి సంబంధిత సూచనలు చేశారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు కలగకుండా కాలువను శుభ్రంగా ఉంచేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంజిరాల సందీప్ , వార్డు సభ్యులు రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన పెన్షన్ పత్రాల పంపిణీ



**కడెం: నవంబర్ 20 (జనం సాక్షి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన ఫించన్ స్కీమ్ పథకం అమలులోకి వచ్చింది. గత ప్రభుత్వం పదేళ్లుగా పెండింగ్‌లో పెట్టిన పెన్షన్ స్కీంను ప్రజా ప్రభుత్వం పార్టీలక తీతంగా పేద ప్రజల కోసం పెన్సన్ స్కీంను ఓపెన్ చేసి అర్హులకు పెన్షన్ పత్రాలు అందజేస్తుంది. శుక్రవారం రోజు పాండవాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఆడ విజయ ఉత్తర్ ఆధ్వర్యంలో అర్హులకు పెన్షన్ పత్రాలు అందజేశారు. ఇందులో వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు మరియు కల్లుగీత కార్మికులు లబ్ధి దారులున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సోయం మమత, ఉప సర్పంచ్:గొర్రె మధు,ఆత్మ డైరెక్టర్ మరియు వార్డ్ మెంబర్:దావనపెల్లి సంధ్య రాణి రాజశేఖర్, వార్డ్ మెంబర్స్: ఎల్లి శంకర్, కోడప శంకర్, ఆడె మంజుల గోపి, కానగంటి మల్లేష్,బండి సురేష్, శాతరాజి ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీగ్రామ అధ్యక్షులు :వంగ నారాయణ, ఉపాధ్యక్షులు: కొండ్ర మల్లయ్య, ప్రధాన కార్యదర్శి దావన పెల్లి పెద్ద అంజయ్య, మండల ఎక్స్ క్యూటివ్: టి. ప్రతాప్, కారోబారి ఎల్లి చంద్రయ్య గ్రామస్తుల తదితరులున్నారు.

# ఆకాశాన్నంటిన నిత్యావసర ధరలు ప్రజలపై భారం తగ్గించాలి

### రేషన్ ద్వారా 14 రకాల సరుకులు పంపిణీ చేయాలి - సిపిఐ జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్.



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్న నేపథ్యంలో ప్రజలపై పెరుగుతున్న భారాన్ని తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో పెరిగిన ధరలను తగ్గించాలని కోరుతూ సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ రేషన్ దుకాణాల ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాలకు 14 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. బియ్యం ధర కిలో రూ.100కు చేరుకునే పరిస్థితి నెలకొందని, బ్లాక్ మార్కెట్ కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వంటనూనె, పప్పులు, చక్కెర వంటి సరుకుల ధరలు కూడా సామాన్యులకు భారంగా మారాయని తెలిపారు. ధరలు పెరుగుతున్నా ప్రజల కొనుగోలు శక్తి పెరగడం లేదని, కార్మికుల వేతనాల్లో తగిన పెరుగుదల లేదని విమర్శించారు. పెరిగిన ధరలను వెంటనే తగ్గించాలని, లేనిపక్షంలో రేషన్ ద్వారా 14 రకాల సరుకులు పంపిణీ చేసి పేదలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, నూకల చంద్రమౌళి, వేముల శ్రీకాంత్, నేరెళ్ల జోసెఫ్, ఎండి జాఫర్, గోలి లావణ్య, బాబురావు, గడ్డం స్వరూప, పెద్దమాముల సంధ్య, ఇటుకల శ్రీలత, పల్లెర్ల రజిత, పోతుగంటి స్వప్న, కట్టేగోళ్ళ భారతి, పద్మ, జిలానీ, పవన్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గేమింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో నిందితులకి జరిమాన



**వరంగల్ ఈస్ట్, నవంబర్ 20 (జనం సాక్షి )** శుక్రవారం రోజున హనంకొండ ఆధాలత్ స్పెషల్ సెకండ్ క్లాస్ కోర్టు పరిధి వర్ధన్న పేట, సంగేమ్, రాయపర్తి, గీసుగొండ, పోలీస్ స్టేషన్ పరిధి గురువారం శుక్రవారం రెండురోజులు 19,20, తేదీల్లో కోర్ట్ పోలీస్ సిబ్బంది వివిధ కేసుల్లో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ దాస్యం.రంగనాధస్వామి ముందు హాజరుపచగ వారు ఛార్జిషీట్ పరిశీలించి గెమింగ్, పెట్టి కేసులు, మోటార్ ఆక్సిడెంట్, మద్యం తదితర కేసులు 20 పైగా కేసులు విచారణ చేశారు. ఈ క్రమంలో మొత్తం కేసులకి గాను నింధితులను స్వయంగా ఛార్జ్ షీట్ తొ పరిశీలించి అత్యధికంగా మద్యం సేవించిన వ్యక్తులని, గెమింగ్ ఆక్ట్, ఆక్సిడెట్ కేసులు, ఇతర పెట్టి కేసులు విచారణ చేసి అందరి మొత్తం జరిమాన రు. 36,000/- ప్రాపర్టీ 10,000/- మొతం నలభది ఆరువేలు విధించినారు, ఈ సందర్భంగా కోర్ట్ సంబంధిత పోలీస్ సిబ్బంది కుమార్, కార్తీక్, శ్యామ్, భూషణం, రాజు తదితరులు ఉన్నారు, న్యాయాధికారి ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసులు మళ్ళీ పునరావృతం కావొద్దని హెచ్చరిక చేస్తూ వాహన చోదకులు మద్యం తాగి వివిధ కేసులు గేమింగ్ యాక్ట్స్ మూడు ముక్కలాట, ఇతర పెట్టి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పోలీస్ సిబ్బంది సమక్షంలో వేరు వేరుగా కౌన్సిలింగ్ ఇచ్చారు.

# కాళేశ్వరంలో త్రివేణి సంగమానికి హారతులు

**కాళేశ్వరం , నవంబర్ 20 , ( జనం సాక్షి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయం ఆధ్వర్యంలో గోదావరి నదికి ప్రతిరోజూ నిత్య హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఐదు రోజుల పంచరత్నాల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు శుక్రవారం సరస్వతి ఘాట్ ఆవరణలో గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణి సంగమానికి హారతులను ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా సమర్పించారు. వివిధ రకాల హారతులతో గోదావరి తీరం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హారతి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో వీక్షించారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

### పుస్తక పఠనంతో వ్యక్తిత్వ వికాసం

### 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి




**నిర్మల్: నవంబర్ 20,(జనం సాక్షి)** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థులు, యువత పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి సూచించారు. నిర్మల్ పట్టణంలో నిర్వహించిన 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా జ్ఞానం, ఆలోచనా శక్తి, వ్యక్తిత్వ వికాసం పెంపొందుతాయని తెలిపారు. డిజిటల్ యుగంలోనూ గ్రంథాలయాల ప్రాధాన్యత తగ్గలేదని, ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం వారోత్సవాల్లో నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమంద్ అలీ, కౌన్సిలర్లు ఎస్పీ రాజు, నాందేడపు చిన్ను, పెండం శ్రీనివాస్, నాయకులు అడప శ్రీకాంత్, గ్రంథాలయ అధికారి విజయశ్రీ, కార్యదర్శి క్రితిన్ కుమార్, గ్రంథాలయ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డీఈఓ ఆఫీస్‌లో టీఎన్జీవోస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం




**వరంగల్ ఈస్ట్, నవంబర్ 20 (జనం సాక్షి )** జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్ష కార్యదర్శులు గాజె వేణుగోపాల్ పాలకుర్తి సదానందం ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది అందరికీ టీఎన్జీవోస్ సంఘ సభ్యత్వం నమోదు చేయించడం జరిగింది.జిల్లా విద్యాశాఖలో పనిచేస్తున్న 45 మంది బోధనేతర సిబ్బందికి 2026- 2027 సంవత్సరం నాకు గాను టీఎన్జీవోస్ సంఘ సభ్యత్వ నమోదు రసీదులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ కిరణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు రామానుజం జగదీశ్వర్, జిల్లా బాధ్యులు మానస, చిరంజీవి, చందు జిల్లా విద్యాశాఖ ఫోరం బాధ్యులు శ్రీమతి గాయత్రీ దేవి, బాబ్జి, శ్రీనివాస్, రాహుల్, సాయి, ఉదయ్, సతీష్, వెంకటేశ్వర్లు, భరత్, నిమితతదితరులు పాల్గొన్నారు.

## అనధికార నిర్మాణంపై బల్దియా కొరడా

### న్యూశా యంపేటలో అక్రమంగా నిర్మించిన ఏసీ రేకుల షెడ్ తొలగింపు

### కమిషనర్ వెంకన్న ఆదేశాలతో టౌన్ ప్లానింగ్ అధికారుల చర్యలు



**వరంగల్ ఈస్ట్ నవంబర్ 20 (జనం సాక్షి )** న్యూశా యంపేట ప్రాంతంలో వివాదాస్పద భూమిలో అనుమతులు లేకుండా నిర్మించిన ఏసీ రేకుల షెడ్డును గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించారు. జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ సప్రీన్ బాను ఆధ్వర్యంలో ఈ చర్యలు చేపట్టారు.సదరు భూమిలో అనధికారికంగా ఏసీ రేకుల షెడ్డును నిర్మించడంపై ఇప్పటికే సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందించకపోవడంతో అధికారులు తొలగింపు చర్యలు చేపట్టినట్లు ఏసీపీ తెలిపారు.నగరంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టరాదని, నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.ఈ తొలగింపు చర్యల్లో టీపీఎస్ ఖురేషీ, డీఆర్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి



**వరంగల్ ప్రతినిధి, నవంబర్ 20 (జనం సాక్షి):** బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద పిలుపునిచ్చారు. ఐక్యరాజ్యసమితి చేసిన బాలల హక్కుల తీర్మానానికి గుర్తుగా ప్రపంచ బాలల దినోత్సవం ప్రతి ఏటా నవంబర్ 20 న నిర్వహిస్తారు. ఈ సందర్భంగా నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు వారం రోజులపాటు నిర్వహించిన బాలల వారోత్సవాల ముగింపు వేడుకలు శుక్రవారం ఆటోనగర్‌లోని ప్రభుత్వ బాలుర పరిశీలన గృహంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ బాలుర పరిశీలన గృహం సూపరింటెండెంట్ శ్రీదేవి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్య శారద మాట్లాడుతూ, పెద్దల మాదిరిగానే బాలలకు కూడా ప్రత్యేక హక్కులు ఉన్నాయని పేర్కొన్నారు. జీవించే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్య హక్కు, రక్షణ పొందే హక్కులు బాలలకు రాజ్యాంగం, చట్టాల ద్వారా కల్పించబడ్డాయని, వాటిని పరిరక్షించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. పిల్లలకు నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం, పౌష్టికాహారం, తగిన రక్షణ కల్పించడంతో పాటు వారు ఆత్మవిశ్వాసంతో ఎదిగేలా ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వ బాలుర పరిశీలన గృహంలో ఉన్న చట్టంతో విభేదించిన బాలలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, తెలిసీ తెలియని వయసులో చేసిన తప్పులను గుర్తించి, వాటిని సరిదిద్దుకొని మంచి మార్గంలో పయనించాలని సూచించారు. జీవితం ప్రతి ఒక్కరికీ ఎన్నో అవకాశాలను కల్పిస్తుందని, గతంలో జరిగిన తప్పులే భవిష్యత్తును నిర్ణయించవని, కృషి, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు. ఒకప్పుడు దొంగగా జీవించిన రత్నాకరుడు తన జీవితాన్ని మార్చుకొని మహర్షి వాల్మీకి మారి రామాయణాన్ని రచించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన విషయాన్ని ఉదహరించారు. కోరికలను జయించి, చెడు ఆలోచనలకు దూరంగా ఉండి, మంచి లక్ష్యాలను ఏర్పరచుకున్నప్పుడే జీవితంలో నిజమైన విజేతలుగా నిలుస్తారని బుద్ధుని బోధనలను గుర్తుచేస్తూ బాలల్లో స్ఫూర్తి నింపారు. జిల్లా సంక్షేమ అధికారిణి రాజమణి మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులని, బాలల భవిష్యత్తుతోనే దేశ భవిష్యత్తు ముడిపడి ఉందని పేర్కొన్నారు. బాలల హక్కులు, సంక్షేమం, విద్య, ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ వారి సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జాతీయ యువజన అవార్డు గ్రహీత మరియు డా. ఆకులపల్లి మధు బాలలను ఉద్దేశించి మాట్లాడుతూ గతాన్ని మార్చే శక్తి ప్రపంచంలో ఎవరికీ లేదని కానీ భవిష్యత్తును తమకు అనుకూలంగా మలుచుకునే శక్తి బాలలకు ఉందని దానికి అనుకూలంగా తమ భవిష్యత్తును రూపుదిద్దుకోవాలని చెప్పారు. బాలల వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ బాలుర పరిశీలన గృహం మరియు వివిధ బాలల సంరక్షణ సంస్థల్లోని బాలలకు వ్యాసరచన, లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్స్, చెస్, క్యారమ్స్ తదితర పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన బాలలకు జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్య శారద చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం నిర్వాహకురాలు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి బత్తిని కళ్యాణి, బాలల సంక్షేమ సమితి సభ్యురాలు షాహిదా బేగం, డీసీపీయూ సిబ్బంది రాజుల సుమన్, చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది నుష్మ, ఏహెచ్‌టీయూ పీసీ రామారావు, షేర్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది జన్ను ప్రభాకర్, ప్రశాంతి, కల్పన, పరిశీలన గృహం సిబ్బంది, బాలలు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల బెడదతో భయాందోళనలో ప్రజలు



### ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులు

### కుక్కల దాడులతో గాయపడి ఆసుపత్రుల పాలవుతున్న బాధితులు



**కౌటాల నవంబర్ 20(జనం సాక్షి )** మండల కేంద్రంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతుండడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.కౌటాల మండలంలో ప్రధాన రహదారులపై ఎక్కడపడితే అక్కడ గుంపులుగా సంచరిస్తున్న వీధి కుక్కలు ద్విచక్ర వాహనదారులను వెంటాడుతూ దాడులకు పాల్పడుతున్నాయి. దీంతో వాహనదారులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి నెలకొంది.కుక్కలు చిన్న జంతువులే అయినప్పటికీ, వాటి దాడికి గురైతే బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కుక్కల వెంటపడటంతో వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతుండగా, మరికొందరు కుక్కల కాటుకు గురై ఆసుపత్రుల పాలవుతున్నారు.

**భయపడుతున్న జనం**

ముఖ్యంగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారులపై కుక్కల సంచారం అధికంగా ఉండటంతో ప్రజలు ఆ మార్గాల్లో ప్రయాణించాలంటేనే భయపడుతున్నారు.పిల్లలు, వృద్ధులు, మహిళలు రహదారులపై నడవడానికి సైతం జంకుతున్నారు. రాత్రి వేళల్లో వీధి కుక్కల గుంపులు రహదారులపై తిరుగుతూ ప్రజలకు మరింత ఇబ్బందులు కలిగిస్తున్నాయి. కుక్కల బెడద కారణంగా ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**రెండు సార్లు గాయల పాలు అయ్యాను ఒడ్డెటి చిన్నన్న, ముత్తంపేట్**

మండల కేంద్రానికి వెళ్లాలంటే భయమేస్తుంది, ఇప్పటికి రెండు సార్లు కుక్కలను చూసి బయపడి బైక్ అదుపు తప్పి గాయల పాలు అయ్యాను.ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి వీధి కుక్కల నియంత్రణకు తగిన చర్యలు చేపట్టాలని, ప్రజలకు రహదారులపై సురక్షితంగా రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకోవాలని మండల కోరుతున్నాను. కుక్కల బెడద నుంచి విముక్తి కల్పించి ప్రమాదాలను నివారించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

## రైతులకు ఆరుతడి పంటల సాగుపై అవగాహన



**రెబ్బెన,నవంబర్20(జనంసాక్షి):** రబీ సీజన్‌లో నీటి కొరతను అధిగమించడంతో పాటు రైతులకు పంట నష్టాల ముప్పు తగ్గించేందుకు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి దిలీప్ కుమార్ పిలుపునిచ్చారు.రెబ్బెన మండలంలోని ఏడ వెల్లి, కొండపల్లి గ్రామాల్లో శుక్రవారం రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం కారణంగా నీటి లభ్యతలో అనిశ్చితి నెలకొనే అవకాశం ఉందన్నారు. అందువల్ల వరి సాగుకు బదులుగా మొక్కజొన్న, జొన్న, పెసర, శనగ వంటి పంటలను ఎంచుకోవాలని సూచించారు. ఒకే రకమైన పంటల సాగుకు పరిమితం కాకుండా పంటల వైవిధ్యీకరణ పాటిస్తే నేల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు చీడపీడల ప్రభావాన్ని తగ్గించవచ్చని వివరించారు. అందుబాటులో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించుకునేందుకు ఆధునిక నీటి యాజమాన్య పద్ధతులను అనుసరించాలని కోరారు. ప్రభుత్వం పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహిస్తూ అర్హులైన రైతులకు సబ్సిడీపై విత్తనాలు అందించేందుకు చర్యలు చేపడుతోందని తెలిపారు. రైతులు తొందరపడి పంటలను ఎంపిక చేయకుండా భూమి స్వభావం, నీటి వసతి, మార్కెట్ డిమాండ్‌ను పరిశీలించి సాగు చేపట్టాలని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీల చింపివేతపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



**కడెం, నవంబర్ 20(జనంసాక్షి) :** కడెం మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్, లింగాపూర్, కడం పెద్దూర్, కొండుకూర్, లక్ష్మీపూర్, కల్లెడ తదితర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దసరా, దీపావళి పండుగలతో పాటు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలను గుర్తుతెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా చింపివేయడంపై కడం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు గంగన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు గంగన్న మాట్లాడుతూ.. ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీ వెడ్మ బొజ్జు పటేల్ గారి నాయకత్వంలో కడం మండలంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకూ మరింత బలోపేతం అవుతూ ప్రజలకు చేరువవుతోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ఉంటూ గ్రామగ్రామాన ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ బలోపేతాన్ని, ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి లభిస్తున్న ఆదరణను ఓర్వలేక కొందరు ప్రతిపక్ష నాయకులు ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు కడం మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలను చింపివేసిన వ్యక్తులను గుర్తించేందుకు పోలీసులు విచారణ చేపట్టి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కడం ఎస్ఐ నీ కోరినట్లు బొడ్డు గంగన్న తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్‌ల జిల్లా అధ్యక్షులు సంపత్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు ముడికే మల్లేష్ యాదవ్, ముస్కు రాజేందర్, బీసీ డిపార్ట్‌మెంట్ మండల అధ్యక్షులు ముంజ ప్రసాద్ గౌడ్, చిట్యాల సర్పంచ్ భీమేష్, యూత్ మండల ఉపాధ్యక్షులు రాజు, బీఎల్ఏ ఉదయ్, గ్రామ అధ్యక్షులు మాదాసు రాజేశ్వర్, నారాయణ, లచ్చన్న, దుల్లే గంగాధర్, నాయకులు బొంతల భూమన్న, సీహెచ్ రాజేష్ చత్రపతి, సాయి, వెంకటేష్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ట్స్ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన కేయూ విసి

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 20 (జనం సాక్షి)** :కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మాస్టర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ (ఎంబీఏ) విభాగంలో రూ. 13 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ, ఆధునిక విద్యావిధానంలో కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని, విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకొని భవిష్యత్తులో ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించడం ద్వారా వారి నైపుణ్యాభివృద్ధికి తోడ్పాటు అందించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరి జ్యోతి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్.ఎన్. రెహమాన్, సహాయ రిజిస్ట్రార్ సునీల్ కుమార్, ఎంబీఏ విభాగ అధ్యాపకులు డాక్టర్ గిరిప్రసాద్, డాక్టర్ సాయి చరణ్, డాక్టర్ మయూరి, డాక్టర్ సురేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్ ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ మరమ్మతులు

ట్యాంక్ పునరుద్ధరణ మరియు లీకేజీల మరమ్మతు పనులను తక్షణమే చేపట్టారు. 'జనం సాక్షి' కథనంతో తమ సమస్యకు పరిష్కారం లభించడంతో దర్గా మేదరి వాడ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ పత్రికకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జాన్సన్ నాయక్



**ఖానాపూర్ రూరల్ 20 నవంబర్ (జనం సాక్షి):** మండలంలోని బిర్నంది గ్రామ పంచాయతీ పరిధి కొమ్ముతండాకు చెందిన భూక్యా పుల్య నాయక్ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి మృతుడి నివాసానికి వెళ్లారు. పుల్య నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.

## ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఖానాపూర్ రూరల్ 20 నవంబర్ (జనం సాక్షి):** పట్టణంలోని 9వ వార్డులో హనుమాన్ మందిరం వద్ద ఉన్న వడ్డెవాడ పాఠశాలలో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ అంకం మౌనిక మహేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ పథకంపై అవగాహన కలిగి ఉండి, అవసరమైన వివరాలను నమోదు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి కుటుంబానికి భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు.

# ఘనంగా 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

- గ్రంథాలయాలతో పేద విద్యార్థులకు బంగారు భవిష్యత్తు
- మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి



**మహబూబాబాద్, నవంబర్ 20(జనం సాక్షి):** జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 59వ, జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 నుంచి 20 తేది వరకు ఘనంగా నిర్వహించి ముగింపు వేడుకలు, బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ మాట్లాడుతూ గ్రంథాలయాలతో నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు, నిరుద్యోగులకు, గ్రంథాలయాలతో ఎంతో బంగారు భవిష్యత్తు అని అన్నారు. గ్రంథాలయాలలో అధ్యాయానికి నిత్యం కొంత సమయం కేటాయించి గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని, విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. కావున విద్యార్థిని, విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకొని అన్ని రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు మనిషి విజ్ఞానానికి జీవన మనగడకు కేంద్రాలని ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.సగటు మనిషి కొనుగోలు చేయలేని విలువైన గ్రంథాలు, గ్రంథాలయాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. విద్యార్థి దశల్లో పాఠ్యపుస్తకాలకు పరిమితమవుతున్నామని ,పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఇతర పుస్తకాలు, చదవడం ద్వారా జ్ఞానం సమూపార్జించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి తూర్పాటి శ్రీలత, లైబ్రేరియన్స్ జి .విజేందర్, రుద్రారపు వీరేందర్, సిబ్బంది బొడ్డుపల్లి భూలక్ష్మి. బి. యాదమ్మ, సీనియర్ నాయకులు నర్సింగా శ్రీనివాస్, సీనియర్ పాఠకుడు, పుస్తక ప్రియుడు అబ్బ గాని భాస్కర్, పాఠశాల ఉపాధ్యాయులు రాచకొండ ఉపేందర్, గాడిపల్లి ప్రవీణ్, జి. అనూజ ,ప్రవీణ్, గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి ఒక భరోసా

- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా
- ఎంపీడీవో సిహెచ్ వరుణ్ కుమార్



**గోవిందరావుపేట, నవంబర్20 (జనం సాక్షి) :** ప్రతి కుటుంబానికి ఒక భరోసా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అని ఎంపీడీవో సిహెచ్ వరుణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంవిలో ఇందిరమ్మ బీమా పథకంపై పంచాయితీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వరుణ్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి 5 లక్షల జీవిత బీమా పథకం వర్తిస్తుందని, కుటుంబాన్ని పోషించే వ్యక్తి మరణించినప్పుడు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందుతుందని ఈ పథకం పూర్తి ఆవశ్యకతను ప్రజలకు వివరించాలని అన్నారు. పేద కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వ బీమా పొందుతున్న వారు కూడా ఈ పథకంలో అర్హులుగా కొనసాగుతారని సూచించారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తి 18 నుండి 59 ఏళ్ల వయసు గల వారు బీమా పొందే వ్యక్తిగా ప్రతిపాదించబడతారని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రభుత్వం ప్రకటించే అధికారిక మార్గదర్శకాలు అర్హతలు మరియు విధివిధానాలను ప్రజలు అనుసరించాలని సూచించారు. 18 నుండి 59 ఏళ్ల వయసు గల వారు ఆహార భద్రత కార్డు లేదా రేషన్ కార్డు తీసుకుని మొబైల్ ఫోన్తో వస్తే మొబైల్ ఫోన్కు ఓటిపి వస్తుంది నామిని ఎవరు ఎవరికి ఎంత మొత్తం 100% కుటుంబ సభ్యులు ముందే నిర్ణయించుకోవాలి చిరునామా పూర్తి వివరాలను దరఖాస్తు ఫారం లో పేర్కొనాలి ఆధార ధ్రువీకరణ తప్పనిసరి అని, కుటుంబ సభ్యులకు విమాదారునితో ఉన్న సంబంధం వివరాలను పేర్కొనాలి, మైనర్ నామినీకి సంరక్షకుడు 18 ఏళ్లలోపు ఉంటే సంరక్షకుని ఆధార్ మొబైల్ నెంబర్ వర్తిస్తుంది. భీమా దారుడు స్వయంగా వచ్చి ఫారంపై సంతకం లేదా వేలిముద్ర తో ధ్రువీకరించుకోవాలని ఇంకా క్యాంపుల ద్వారా ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## జనసురక్ష క్యాంపులో ఇద్దరు బాధిత కుటుంబాలకు నాలుగు లక్షల బీమా పరిహారం అందజేత



**ఆసిఫాబాద్, నవంబర్ 19 (జనంసాక్షి) :** జిల్లా పరిధిలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చిర్రకుంట బ్రాంచ్ మరియు ఆర్ బి ఐ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం (సి ఎఫ్ ఎల్) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జనసురక్ష క్యాంపులో ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పి ఎం జె జే బి వై) ద్వారా ఇద్దరు బాధిత కుటుంబాలకు మొత్తం నాలుగు లక్షల బీమా పరిహారం అందజేశారు. ఒక్కొక్క నామినీకి రెండు లక్షల చొప్పున జిల్లా ఎల్ డి ఎం శ్రీ బి ఏ జనార్ధన్ చేతుల మీదుగా బీమా చెక్కులను పంపిణీ చేశారు. వైరాగడే సుమిత్ర నామినీ ఆమె సోదరి దుర్గే పూజకు, జాడే ముకాబాయి నామినీ ఆమె భర్త జాడే హేమంత్‌కు బీమా పరిహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సోయాం పార్వతీబాయి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చిర్రకుంట బ్రాంచ్ మేనేజర్ శ్రీ సి హెచ్. ప్రశాంత్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ సాయి పవన్, సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్లు సంజీవ్, ప్రశాంత్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ (పి ఎం జె జే బి వై), (పి ఎం ఎస్ బి వై) బీమా పథకాలపై అవగాహన పెంచుకొని నమోదు చేసుకోవాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## శ్రీ కంఠమహేశ్వర స్వామికి బోనాలు సమర్పించిన గౌడ కులస్తులు

**చెన్నారావుపేట, నవంబర్ 20 (జనంసాక్షి) :** చెన్నారావుపేట మండలంలోని కోనాపురం గ్రామంలో శ్రీకంఠమహేశ్వర స్వామి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గౌడ కులస్తులు తమ ఆరాధ్య దైవమైన కంఠమేశ్వర స్వామికి బోనాలను అంగరంగ వైభవంగా శుక్రవారం నిర్వహించారు.ప్రతి ఇంటి నుండి గౌడ ఆడపడుచులు శ్రీకంఠమహేశ్వరుడికి, ఎల్లమ్మకు బోనం తయారు చేసి నెత్తిన బోనాలను పెట్టుకొని డప్పు వాయిద్యాలు, డీజే పాటల నడుమ శ్రీకంఠమహేశ్వర స్వామి ఆలయానికి చేరుకొని పూజించి బోనాలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో గీత కార్మికులు, మహిళలు, యువకులు, బంధువులు పాల్గొన్నారు.